APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | ఆదివారం | 16-02-2025 | సంపుటి : 15 | సంచిక : 209 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



పసుపు ఎగుమతుల ద్వారా విదేశీ మారకం 2లో



మరోమారు వార్తల్లోకి శీష్‌మహల్ 2లో

# మళ్లీ నీటి తీరువా?



- ఇదేం పద్ధతి? కేటీఆర్ ఫైర్!
- ఐదేళ్ల తరువాత ఇప్పుడు మళ్లీ వసూళ్లకు తెగబడతారా?
- అప్పుల పాలైన అన్నదాతలపై ఇంత కక్ష సాధింపు చర్యలా?
- కష్టాల్లో ఉన్న కర్షకులపై కాంగ్రెస్ కు ఇంత కోపమా?
- ఓట్లనాడు ప్రేమ ఒలకబోసి గద్దెనెక్కాక నరకం చూపిస్తారా ?
- నేడు స్టార్టర్లు పీక్కెళ్లారని ఇక రేపు పుస్తెలతాళ్లు లాక్కెళతారా?
- తెలంగాణ ఆడబిడ్డలారా! తెలివి తక్కువ కాంగ్రెస్ సర్కారుతో జెర పైలం
- రైతాంగం సహించదని సంఘటితంగా పోరాడుతది ! సీఎంకు బుద్ధి చెప్తరు

**బ్యూరో చీఫ్ నీలగిరివార్త :** బీఆర్ఎస్ ప్రభుత్వం రద్దుచేసిన నీటితీ–రువా వసూళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ పునద్ధరించడం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్ల తరువాత ఇప్పుడు మళ్లీ వసూళ్లకు తెగబడ తారా?అంటూ ప్రభుత్వంపై ఎక్స్ వేదికగా మండిపడ్డారు. రుణం కట్టలేదని నిన్న ఓ రైతు ఇంటి గేటు ఎత్తుకెళ్లారని నేడు స్టార్టర్లు పీక్కెళ్లారని ఇక రేపు పుస్తెలతాళ్లు లాక్కెళతారా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఆడబిడ్డలారా ఈ తెలివి తక్కువ కాంగ్రెస్ సర్కారు తో జెర పైలమని కేటీఆర్ హెచ్చరించారు. అప్పుల పాలైన

మిగతా 2వ పేజీలో...

# తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్‌పై బండి సంజయ్ కీలక ఆదేశాలు

- పాకిస్థాన్, చైనాలో స్థిరపడిన వారి ఆస్తులపై అధికారులతో చర్చ
- ఆ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశం
- మార్చిలోపు ఆస్తుల లెక్కలు తేల్చాలని కేంద్రమంత్రి ఆదేశం
- బీసీలకు రిజర్వేషన్ల ఇవ్వకుండా ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్!
- మోడీ కులంపై రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నేత రాహుల్ ఏ కులం చెప్పాలి
- హిందూ సంప్రదాయంలో కులం తండ్రి ద్వారా వస్తుంది



**బ్యూరో చీఫ్ నీలగిరివార్త :** తెలంగాణ రాష్ట్రంలోని ఎనిమీ ప్రాపర్టీస్‌పై కేంద్ర,రాష్ట్ర అధికారులతో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శనివారం సమీక్ష చేపట్టారు. భారత్ నుంచి వెళ్లిపోయి పాకిస్థాన్, చైనాలో స్థిరపడిన వారి ఆస్తులపైఅధికారులతో చర్చించారు. మార్చిలోపు ఆస్తుల లెక్కలు తేల్చాలని కేంద్రమంత్రి ఆదేశించారు. హైదరాబాద్ తోపాటు రంగారెడ్డి, కొత్తగూడెం, వికారాబాద్ జిల్లాల్లో ఎనిమీ ప్రాపర్టీస్‌పై

మిగతా 2వ పేజీలో...

# ఆఖరి సీఎం అయినా పర్వాలేదట!

- రేవంత్ రెడ్డికి అసలు కథ అర్ధమైందా!
- ఎన్నికైనప్పటి నుంచి రేవంత్ ఎన్నడు వెనక్కి తగ్గినట్టు మాట్లాడని సీఎం
- ఖచ్చితంగా లాంగ్ టర్మ్ సీఎంగానే రికార్డు సృష్టిస్తానని చెప్పిన రేవంత్
- బీసీ గర్జనలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ మల్లన్న చివరి రెడ్డి రేవంత్ మాత్రమేఅన్నారు
- అంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వాస్తవం బోధపడిందా?
- అందుకే ఆయన అలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారా?- రాజకీయ విశ్లేషకులు

**బ్యూరో చీఫ్ నీలగిరివార్త :** నేను ఆఖరి ముఖ్యమంత్రి అయిన పర్వాలేదు.నాకుఎటువంటి ఇబ్బంది లేదు. మా నాయకుడు కోరుకున్న లక్ష్యానికి అనుగుణంగా పనిచేశాను అనే సంతృప్తి మిగిలితే చాలు. ఇంతకుమించినేనుఏమీ కోరుకోడం లేదు.ఇప్పుడు మేము చేసిన కుల గణన మీద చాలామంది రకరకాల ఆరోపణలు చేస్తున్నారు. ఇప్పుడు గనక ఈ కులగణన ఆధారంగా న్యాయం జరగకపోతే బీసీలు ఎప్పుడూఅభివృద్ధిచెందలేరు . ఇవీ విలేకరుల సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు. తెలంగాణ రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రిగా ఎన్నికైన నాటి నుంచి రేవంత్ రెడ్డి ఎన్నడూ కూడా వెనక్కి తగ్గినట్టు మాట్లాడలేదు. తన పరిపాలనపై ఎన్ని విమర్శలు వచ్చినా ఏ మాత్రం లెక్కచేయకుండా ముందుకే వెళ్తున్నారు. ఆమధ్య పార్లమెంట్ ఎన్నికల సమయంలో రెండోసారి కూడా తనే ముఖ్యమంత్రి అవుతాననిరేవంత్ రెడ్డి ప్రకటించారు తనకంటూ ఒక లాంగ్ విజన్ ఉందని తెలంగాణ అభివృద్ధికి కంకణబద్ధుడి గా ఉంటానని రేవంత్ రెడ్డి అన్నారు తనపై ఎన్ని విమర్శలు చేసినా ఎన్ని రకాలుగా ఆరోపణలు చేసినా వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. తాను సింగల్ టర్మ్ సీఎం గా ఉ



ఒడదానికి రాలేదని ఖచ్చితంగా లాంగ్ టర్మ్ సీఎం గానే రికార్డు సృష్టిస్తానని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అయితే కుల గణన విషయంపై ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితిపదేపదే ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో రేవంత్ రెడ్డి తొలిసారిగా తనలో ఉన్న మనోగతాన్ని వెల్లడించారు.

**తను చివరి ముఖ్యమంత్రి అయినా పర్వాలేదు**

తను చివరి ముఖ్యమంత్రి అయినా పర్వాలేదు. బీసీలకు న్యాయం చేసే వెళ్తానని తమ పార్టీ నాయకుడు కోరుకున్న విధంగా లక్ష్యాన్ని సాధించి చూపిస్తానని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.ఎవరో ఏదో విమర్శలు చేస్తున్నారు. కుల గణన విషయాన్ని తప్పు పడుతున్నారు. చివరికి మా ప్రభుత్వ లక్ష్యాన్ని శంకిస్తున్నారు. ఇలాంటివి జరుగుతూనే ఉంటాయి. ఎందుకంటే ఇలాంటివి చేసేవారు అధికారం మీద యావతో ఉన్నారు. ఒక ఏడాది కూడా అధికారానికి దూరంగా ఉ ఒడలేకపోతున్నారు. రకరకాలుగా విమర్శలు చేస–్తున్నారు. ప్రభుత్వాన్ని తీవ్రంగా ఇబ్బందులు పెడుతున్నారు. అయినప్పటికీ వెనకడుగు వేసేది లేదు. ఒకవేళ కులగణన

మిగతా 2వ పేజీలో...

## ప్రశ్నించే పరిస్థితి తెచ్చుకోను

- సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు
- ఢిల్లీ వేదికగా మీడియాతో చిట్‌చాట్
- ఎన్నికల్లో హామీలిచ్చింది నేనే!
- ప్రజలు ప్రశ్నించేది కూడా తననే!
- ప్రజా సంక్షేమ కోణంలోనే కులగణన
- రాజకీయ కోణంలో మాత్రం కాదు

**బ్యూరో చీఫ్ నీలగిరివార్త :** ప్రజా సంక్షేమ కోణంలోనే కులగణన ఢిల్లీ వేదికగా మీడియాప్రతినిధులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. జీవితంలో ఎప్పుడూ తనను ఒకరు ప్రశ్నించే పరిస్థితి మాత్రం తెచ్చుకోను అని అన్నారు. నేను అందరికీ నచ్చాలని రూల్ లేదు. కొందరికి నేను నచ్చకపోవచ్చు. కొందరు నన్ను ముఖ్యమంత్రిగా అంగీకరించక పోవచ్చు. కానీ ఎప్పటికీ ఒకరు నన్ను వేలెత్తి చూపించే పరిస్థితి మాత్రం తెచ్చుకోను అన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల వేళ ప్రజలకు హామీ ఇచ్చింది నేనే! అవి అమలు చేయకపోతే ప్రజలను తననే ప్రశ్నిస్తారని తెలిపారు. ఇచ్చిన ప్రతి గ్యారంటీని అమలు చేస్తామని ఈ సందర్భంగా ప్రకటించారు. వ్యక్తిగా తనను కొందరు టార్గెట్ చేసి అదే పనిగా విమర్శలు చేసి పైశాచిక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. వాళ్లు అంతకుమించి ఇంకేం

మిగతా 2వ పేజీలో...




## నెట్‌జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం

**డిప్యూటి సిఎం భట్టి వెల్లడి**

**హైదరాబాద్- నీలగిరివార్త :** ఫ్యూచర్ సిటీని నెట్‌జీరో సిటీగా నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఐజీబీసీ ఆధ్వర్యంలో నోవాటెల్‌లో నిర్వహిస్తున్న గ్రీన్ తెలంగాణ సమ్మిట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. 'ప్రపంచానికే ఆదర్శంగా ఉండేలా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తాం. ప్రభుత్వ అంకితభావం చాటిచెప్పడానికే ఐజీబీసీతో ఫ్యూచర్ సిటీపై ఎంఓయూ కుదుర్చు కున్నాం. రాష్ట్రాభివృద్ధి, అన్ని వర్గాల

మిగతా 2వ పేజీలో...

# అప్పులు చేస్తే తప్ప సంక్షేమ పథకాలు సాగేలా లేవు

- సేంద్రియ వ్యవసాయానికి పెద్ద ఎత్తున ప్రోత్సాహం
- రసాయన ఎరువుల వాడకంతో క్యాన్సర్ ముప్ప
- చెత్తతో సేంద్రియ ఎరువుల తయారీకి ఏర్పాట్లు
- నెల్లూరు పర్యటనలో సిఎం చంద్రబాబు



**నెల్లూరు- నీలగిరివార్త :** అప్పులు చేస్తేనే సంక్షేమ పథకాలు అమలు చేసే పరిస్థితి వచ్చిందని సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు.. నెల్లూరు జిల్లా కందుకూర–ులో మాట్లాడిన ఆయన.. రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది.. అప్పులు చేస్తేనే కానీ సంక్షేమ పథకాలు అమలు చేసే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.. ఒకప్పుడు వ్యవసాయానికి పంజాబ్ ఎంతో ప్రసిద్ధి చెందింది.. పురుగుమందులు విచ్చలవిడిగా వాడడం వల్ల అక్కడ ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన చెందారు. చాలా మంది క్యాన్సర్ బారిన పడుతున్నారు.. రాబోయే రోజుల్లో క్యాన్సర్ విస్తృతం కానుంది.. ఇప్పటి నుంచే ప్రజలు అప్రమత్తం కావాలని హెచ్చరించారు. ఎరువులు వేయకుండా పాత పద్ధతిలో వ్యవసా–యం చేసే విధానాలను ప్రోత్సహిస్తున్నాను.. మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉంది.. ప్రకృతి సేద్యాన్ని మరింత ప్రోత్సహిస్తామని అన్నారు.. చెత్త నుంచి సంపదను సృష్టించే కార్యక్రమాలను చేపడుతున్నాం.. పేపర్లు . బాటిళ్లను రీసైక్లింగ్ చేసే విధానాలను తీసుకువస్తున్నాం.. కందుకూర్‌లో 25 టన్నుల టన్నుల చెత్తను రీ సైక్లింగ్ చేసే ప్రక్రియను ప్రారంభించడం అభినందనీయం అన్నారు.. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే బాధ్యతను సర్పంచులు తీసుకోవాలి.. కంపోస్ట్ తయారు చేసేందుకు షెడ్లు

మిగతా 2వ పేజీలో...

# 42శాతం రిజర్వేషన్లు ఏ లెక్క?

- జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలి
- బిసి జనాభాపై తప్పుడు లెక్కలు సరికాదు
- గ్రామాల వారీగా సర్వే నివేదిక బయటపెట్టాలి
- జాగృతి రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత డిమాండ్




**ఖమ్మం - నీలగిరివార్త :** బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం మాత్రమే రిజర్వేషన్లు కల్పిస్తామనడం దారు–ణమని, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బీసీ సంఘాలతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన తప్పుడు లెక్కల ప్రకారం చూసినా రాష్ట్రంలో బీసీలు 46 శాతం ఉన్నారని, రీ సర్వే చేయడంతో మరో 1.5 లేదా 2 శాతం బీసీల జనాభా పెరుగుతుందని తెలిపారు. అంటే మొత్తం బీసీల జనాభా దాదాపు 48 శాతం ఉంటుందని అంచనా వేశారు. 48 శాతం బీసీలు ఉంటే ఏ ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్లు ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కానీ ఈ మూడు రంగాలకు కలిపి ఒకే బిల్లు పెడితే న్యాయపరమైన చిక్కులు వస్తాయని అభిప్రాయప డ్డారు. ఏ ఒక్క అంశంపై అయినా ఎవరైనా కోర్టుకు వెళ్తే మొత్తం బిల్లు చెల్లకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మూడు రంగాలకు సంబంధించి వేర్వేరు బిల్లులను పెట్టాలని డిమాండ్ చేశారు. ముస్లీంలు, బీసీలకు కలిపి మొత్తం 56 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రతిపాదించారు. రిజర్వేషన్ల విషయంలో హిందువులు, ముస్లీంలకు మధ్య బీజేపీ చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తోందని ధ్వజమెత్తారు. ముస్లీంల జనాభా ఎంత ఉంటే అంత రిజర్వేషన్లు కల్పించాలని, ముస్లీంల పేరు చెప్పి ఆయా వర్గాల మధ్య పంచాయతీ పెట్టవద్దని

మిగతా 2వ పేజీలో...



## పది పరీక్షల నిర్వహణకు పటిష్ట భద్రత

- పరీక్షా సెంటర్ల వద్ద 8వేలకు పైగా సీసీ కెమెరాలు
- 40 మంది సిబ్బందితో కమాండ్ సెంటర్

2లో

## మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారు

- రహదారుల అభివృద్ధి కేంద్రం వేల కోట్లు
- విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు రాష్ట్రం మిగులు బడ్జెట్‌గా ఉందని, ఆ తరువాత అప్పులకుప్పలుగా మార్చారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణకు కేంద్రం నిధులు కేటాయించడం లేదన్నది పూర్తిగా అవాస్తమన్నారు.

2లో



## మోసపూరిత కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

- ప్రధాని మోదీ వర్గానికి.. కాదు.. ప్రజలందరినీ మనిషి
- ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డా. లక్ష్మణ్

కాంగ్రెస్ మోసపూరిత హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని బీజేపీ రాజ్యసభ సభ్యులు, పార్లమెంటరీ బోర్డ్ మెంబర్, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డా. లక్ష్మణ్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కులంపై సీఎం రేవంత్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు.

2లో



నీలగిరి వార్త

ఆదివారం
16- 02- 2025

# కలం యోధురాలు సావిత్రి నాద్ కన్నుమూత

**సంతాపం వ్యక్తం చేసిన పలువురు సాహితీవేత్తలు**

**బ్యూరో ఛీఫ్ నీలగిరివార్త :**




వనం సావిత్రినాథ్ రాసిన సిద్ధాంత గ్రంథానికి ఉస్మానియా యూనివర్సిటీ నుండి నాటి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సుర్జిత్ సింగ్ బర్నాల చేతుల మీదగా డాక్టరేట్ పట్టా పొందిన సూర్యాపేట పట్టణానికి చెందిన డాక్టర్ వనం సావిత్రినాథ్(74) గత రాత్రి హైదరాబాదులోని స్వగృహంలో కన్నుమూశారు. కలం యోధురాలిగా ఎన్నో రచనలు చేసిన సావిత్రినాథ్ ప్రైవేట్ గా బిఏ ఎంఏ పిహెచ్ డి పట్టా పొందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉత్తమఉపాధ్యాయులు గా నాటి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలు గా అవార్డు అందుకున్న సావిత్రినాథ్ మృతి పట్ల సాహితీ మిత్ర మండలి అధ్యక్షులు,తేజో ప్రభ సంపాదకులు దేవులపల్లి ప్రభాకర్ రావు, తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు వర్కింగ్ ప్రెసిడెంట్ సీనియర్ పాత్రికేయులు చెన్నూరిఅన్వేషి(లక్ష్మీనర్సింహారావు) ఉపాధ్యక్షులుదేవులపల్లి రంగారావు, ప్రముఖ సీనియర్ పాత్రికేయులు అక్కినేపల్లి పురుషోత్తమరావు, గూడ జయరాం, తదితరులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సావిత్రినాథ్ ఉత్తమ ఉపాధ్యాయని అవార్డ్ గ్రహీతగానే కాకుండా మంచి రచయిత్రికూడా పేరు పొందారు. వీరు రాసిన సుమాహారం,కవితావనం మల్లెలుమందారాలు, చైతన్య కిరణాలు కవితా సంపుటీలు(శతకం) ఉత్తరదేశ యాత్రలు అనుభవాలు (యాత్రాస్మృతి)నాదశతకం(శతకం) కరుణనవల ముద్రించటం జరిగింది నోచుకున్నాయి.వీరి భర్త శేషగిరినాథ్ కూడా ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేసి ఇటీవల మృతి చెందారు. సావిత్రి నాథ్ దంపతులకు నలుగురు కుమార్తెలు అందరూ ఉన్నత విద్యావంతులుగా వివిధ రంగాలలో స్థిరపడ్డారు. వీరు లైన్స్ క్లబ్ ,స్ఫూర్తి క్లబ్, లాంటి పలు సేవా సంస్థల్లో క్రియాశీలక సేవలు అందించారు. వివిధ దేవాలయాలకు, స్వచ్ఛంద సంస్థలకు విరాళాలు ఇచ్చి చేయూత ను అందించారు. వారి మృతి పట్ల పలువురు సాహితీవేత్తలు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# మోసపూరిత కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

**ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డా. లక్ష్మణ్**

**సిద్దిపేట- నీలగిరివార్త :**



కాంగ్రెస్ మోసపూరిత హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని బీజేపీ రాజ్యసభ సభ్యులు, పార్లమెంటరీ బోర్డ్ మెంబర్, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డా. లక్ష్మణ్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కులంపై సీఎం రేవంత్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని బీజేపీ రాజ్యసభ సభ్యులు, పార్లమెంటరీ బోర్డ్ మెంబర్, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డా. లక్ష్మణ్ అన్నారు. సిద్దిపేటలో లక్ష్మణ్ పర్యటించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. మోదీ ఒక వర్గానికి, సమాజానికి చెందిన వారు కాదు.. ప్రజలందరి మనిషి. ప్రపంచ ఖ్యాతి కలిగిన వ్యక్తి అని తెలిపారు. మోదీపై గతంలో రాహుల్ గాంధీ కూడా ఇలాగే అవాకులు, చెవాకులు పేలారని అన్నారు. రాహుల్‌కు పట్టిన గతే రేవంత్ కు పట్టడం ఖాయమని హెచ్చరించారు. మోదీని విమర్శిస్తే, పేరు వస్తుందని రేవంత్ అనుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ కుల గణన తప్పుల తడకగా మారిందని విమర్శించారు. మైనారిటీ బుజ్జగింపు రాజకీయాలకు నిదర్శనం మైనార్టీలతో కూడిన బీసీ కుల జాబితా అని చెప్పారు. ముస్లింలను బీసీలో చేర్చి..ఓట్ల కోసం పాకులడుతున్నారని మండిపడ్డారు. మత ప్రాతపదికన రిజర్వేషన్లను బీజేపీ ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించదని చెప్పారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన గ్యారెంటీలకు తూట్లు పొడిచారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ప్రజలు నిరాశతో ఉన్నారని చెప్పారు. మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని హెచ్చరించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు సెమీఫైనల్‌గా భావించి ప్రభుత్వానికి కళ్లెం వేయాలని అన్నారు. మేధావులు ఆలోచన చేసి బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని లక్ష్మణ్ అన్నారు. రేవంత్ రెడ్డిను చూసి సమాజం తల దించుకుంటోందని విమర్శించారు. 20 మ్యాచ్ ఆడిన కేసీఆర్‌కు పట్టిన గతే.. రేవంత్‌కూ పడుతుందని మండిపడ్డారు. 15 ఏళ్లల్లో ఢిల్లీలో మూడు సార్లు రాహుల్ డకౌట్ అయ్యారని విమర్శించారు. మోదీ తినే ఆహారాన్ని, వేసుకునే బట్టలను విమర్శిస్తారా అని ప్రశ్నించారు. తెలంగాణకు మోదీ వేల కోట్ల నిధులు ఇస్తున్నా.. ఇన్ని విమర్శలా చేస్తారా అని లక్ష్మణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మరోమారు వార్తల్లోకి శీష్‌మహల్

**న్యూఢిల్లీ,నీలగిరివార్త :**

ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత కేజీవ్రాల్‌ను కష్టాలు వెంటాడు తున్నాయి. ఇప్పటికే ఢిల్లీలో అధికారం కోల్పోయి.. నిరాశలో ఉన్న కేజీవ్రాల్‌కు కేంద్రం షాకిచ్చింది. 'శీష్ మహల్' అక్రమాలపై దర్యాప్తునకు కేంద్రం ఆదేశించింది. బంగ్లా పునరుద్ధరణ పనుల్లో అక్రమాలు జరిగాయంటూ బీజేపీ ఎమ్మెల్యే విజేంద్ర గుప్తా లెఫ్టినెంట్ గవర్నర్ వీకే.సక్సేనాకు ఫిర్యాదు చేశారు. ఎల్జీ ఆదేశాలతో ఫిబ్రవరి 13న కేంద్ర ప్రజా పనుల శాఖ నివేదిక సమర్పించింది. తాజాగా పునరుద్ధరణలో జరిగిన అవకతవకలపై దర్యాప్తు చేయాలంటూ కేంద్రం ఆదేశించింది. ప్రభుత్వ ఖజానాను విలాసవంతమైన వస్తువులకు ఖర్చు చేశారని బీజేపీ ఆరోపించింది. ఈ నేపథ్యంలో సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ దర్యాప్తుకు ఆదేశించింది. దాదాపు 8 ఎకరాల విస్తీర్ణంలో 6 ఫ్లాగ్‌స్టాఫ్ బంగ్లాను పునరుద్ధరణకు ఆప్ ప్రభుత్వం భవన నిబంధనలను ఉల్లంఘించిందనే ఆరోపణలపై విచారించి సమగ్ర నివేదిక తయారుచేయాలని కేంద్రం సీపీడబ్ల్యూడీని ఆదేశించింది. అధికారిక నివాసానికి పొరుగునున్న నాలుగు ప్రభుత్వ ఆస్తులను చట్టవిరుద్ధంగా విలీనం చేసి విలాసవంతమైన శీష్‌మహల్ ను విస్తరించారని దిల్లీ భాజపా అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా ఆరోపించారు. ఆ ఆస్తుల విలీనాన్ని రద్దు చేయాలని కోరుతూ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాకు లేఖ రాశారు.

# పసుపు ఎగుమతుల ద్వారా విదేశీ మారకం

- **ప్రపంచ పసుపు ఉత్పత్తిలో 70శాతం భారత్‌దే**
- **మరిన్ని ప్రోత్సాహకాలు అందిస్తే దూసుకెళ్లడం ఖాయం**

**నిజామాబాద్- నీలగిరివార్త :**



నిజామబాద్ కేంద్రంగా పసుపు బోర్డుల ఏర్పాటైనందున ఇక పసుపును అంతర్జాతీయంగా ఉత్పత్తి చేసి, ఎగుమతులు చేసేలా ప్రోత్సహించాల్సి ఉంది. ఇందుకు బోర్డు కార్యాచరణ కు దిగాలి. పసుపు బోర్డుకి సంబంధించిన ఈ విజయగాథ నిజామాబాద్ రైతుల పోరాట పటిమను, కృషిని, పట్టుదలని ప్రతిబింబిస్తోంది. దేశవ్యాప్తంగా ఇతర రైతులకు కూడా ఇది ఒక ఆదర్శంగా నిలిచింది. నిజామాబాద్‌తో పాటు జగిత్యాల, ఆదిలాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో కూడా పసుపు విరివిగా పండుతుంది. ఎపిలోని కొన్ని ప్రాంతాల్లో కూడా పసుపు పండుతుంది. మన పసుపు ఎక్కువగా బంగ్లాదేశ్, యూఏఈ, అమెరికా, మలేషియాకి ఎగుమతి అవుతున్నది. కాగా, వ్యవసాయ విభాగానికి అందించే సబ్సిడీలు నేరుగా రైతులకు చేరాల్సిన అవసరం ఉంది. రైతులు, వ్యవసాయ పరిశ్రమల మధ్య లాభాలను సమానంగా పంచుకోవాలి. రైతులు వ్యవసాయానికి ఖర్చుచేసే ప్రతి రూపాయి దేశ ఆర్థిక వ్యవస్థను బలపరుస్తుంది.

గత సంవత్సరం, 2023-24, భారతదేశంలో 3.05 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో 10.74 లక్షల టన్నుల ఉత్పత్తితో పసుపు సాగు చేయబడింది. ప్రపంచ పసుపు ఉత్పత్తిలో 70శాతంనకు పైగా భారతదేశం పండిస్తోంది. మన దేశంలో 30 రకాల పసుపు ఉత్పత్తి అవుతోంది. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద పసుపు ఉత్పత్తిదారు, వినియోగదారు, ఎగుమతిదారు. ప్రపంచ వాణిజ్యంలో భారతదేశం 62శాతం కంటే ఎక్కువ వాటాను కలిగి ఉంది. 2023-24లో, 226.5 మిలియన్ డాలర్లు విలువైన 1.62 లక్షల టన్నుల పసుపు ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయి. భారతదేశం నుంచి పసుపు ఎగువఎతులు 2030 నాటికి బిలియన్ డాలర్లకు పెరుగుతాయని అంచనా. ఇకపోతే పసుపుబోర్డుకు ముందు స్పైసెస్ బోర్డు అన్నారు. నిజానికి దీనిని 1987 కేరళలోని కొచ్చిన్ లో 52 సుగంధ ద్రవ్యాలు, మసాలా ఉత్పత్తుల ఎగుమతిని ప్రోత్సహించడానికి, అభివృద్ధి చేయడానికి స్థాపించారు. పసుపు కూడా స్పైసెస్ బోర్డు పర్యవేక్షణలో ఉండేది. కానీ అంత ప్రాధాన్యం ఉండేది కాదు. కాబట్టి ప్రత్యేక బోర్డు సాధనకు 2019 లోక్ సభ ఎన్నికల్లో బాండ్ పేపర్ రాసి ఇచ్చిన బీజేపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ను గెలిపించి, పసుపు రైతుల గళం ఢిల్లీలో వినిపించాలనుకున్నారు. 2020లో కేంద్రం నిజామాబాద్‌లో స్పైసెస్ బోర్డు ప్రాంతీయ కార్యాలయం, ఎక్సటెన్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. ఈ సెంటర్ 'ట్రేడ్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ ఫర్ ఎక్స్‌పోర్ట్ స్కీమ్'ని అమలుపరుస్తూ పసుపు సాగుకు మౌలిక వసతులు కల్పిస్తూ ఎగుమతులకు పెంపొందించడానికి దోహదపడింది. కానీ, పసుపు రైతులు ప్రత్యేక బోర్డు కావాలని పట్టుబట్టారు. రైతుల అలుపెరగని పోరాటాన్ని గుర్తించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాలమూరు ప్రజాగర్జన సభలో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. ఆ తర్వాత సంక్రాంతి పండుగ సందర్భంగా నిజామాబాద్ కేంద్రంగా పసుపు బోర్డు ప్రారంభోత్సవం చేశారు. ఇది ఓ విజయఎమైతే...రైతులు పంటలను పండించి, ఆదాయం పొందితే అంతకుమించిన విజయం ఉండదు.

# అప్పులు చేస్తే తప్ప సంక్షేమ పథకాలు సాగేలా లేవు

మొదటిపేజీ తరువాయి..

కూడా నిర్మించాం.. గ్రామాల్లో చెత్త పేరు కోకుండా సర్పంచులు చూసుకోవాలి.. ఏ సర్పంచ్ బాగా చేస్తే వారిని ప్రోత్సహిస్తాం అని బాబు అన్నారు. మున్సిపాలిటీలలో మునిసిపల్ చైర్మన్ లపై ఆ బాధ్యత ఉంటుంది.. అందరికీ ర్యాంకులు ఇస్తాం.. రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ చేసే వరకూ కార్యక్రమాలను కొనసాగిస్తాం.. 30 ఏళ్ల ముందు నేను డ్రిప్ ఇర్రిగేషన్ పెడితే అందరూ ఎగతాళి చేశారు.. ఇప్పుడు అది సర్వసాధారణమైంది.. గతంలో ఐ.టీ. గురించి మాట్లాడా.. ఇప్పుడు ఏ.ఐ. గురించి మాట్లాడుతున్నా.. గతంలో ఉద్యోగాలు చేయమని చెప్పా.. ఇప్పుడు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని కోరుతున్నాను అన్నారు. ప్రజల ఆహారపు అలవాట్లు మారాయి.. గతంలో అందరూ రాగిసంగటి తినేవారు.. ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు రూపాయల కిలో బియ్యం తీసుకువచ్చారు.. ఇప్పుడు తృణ ధాన్యాలపై ప్రజల ఆసక్తిని చెబుతున్నారు.. రైతులలో కూడా మార్పు రావాలి.. ప్రజల అవసరాలకు అనువైన పంటలను పండించాలని సూచించారు. ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకం కింద ఇంటి వద్ద విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చు.. పేదరికం లేని సమాజాన్ని సాధించేందుకు అండగా ఉంటా.. పి 4 విధానాన్ని తీసుకువస్తున్నాం.. స్కిల్ డెవలప్మెంట్ పై ప్రత్యేక శ్రద్ధ పెడతాం అన్నారు చంద్రబాబు.. పొదుపు సంఘాలు పెట్టినప్పుడు కొందరు ఎగతాళి చేశారు.. ఆరోజు వేసిన విత్తనం ఈరోజు ఎంత ఎదిగిందో అందరూ చూస్తున్నారు.. గ్రామాల్లో డైరీ పరిశ్రమకు ప్రాధాన్యం ఇవ్వాలి.. ప్రసఎ్తతం జనాభా పెరగాల్సిన అవసరం ఉంది.. దీనిని బాధ్యతగా తీసుకోవాలి.. కొన్ని దేశాల్లో మనుషుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతోంది.. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే ఈ ప్రాంతానికి నీటి సమస్య ఉండేది కాదు.. నదుల అనుసంధానాన్ని కూడా చేస్తాం.. విద్యుత్ చార్జీలు తగ్గించేందుకు సోలార్ ..విండ్ ఎనర్జీని తీసుకువస్తున్నాం.. ప్రపంచంలోనే ఉత్తమ విధానాలను తీసుకువచ్చి అమలు చేస్తాం.. కందుకూరి ప్రాంతంలో 18వందల ఎకరాలను గర్భకండ్రిగ కింద పెట్టారు.. ఈ సమస్యను వెంటనే పరిష్కరిస్తాం.. కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం కింద ఇచ్చిన నిధులను గత ప్రభుత్వం ఖర్చు పెట్టకుండా కాలయాపన చేసింది.. స్వచ్ఛభారత్ కింద ఇచ్చిన నిధులను కూడా పూర్తిగా ఖర్చుపెట్టలేదన్నారు.

# తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్‌పై బండి సంజయ్ కీలక ఆదేశాలు

మొదటిపేజీ తరువాయి..

కేంద్రమంత్రి బండి సంజయ్ స్పష్టత ఇవ్వాలని కోరారు. ఆ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రి అధికారులను ఆదేశించారు. తొలుత రంగారెడ్డి జిల్లాలోని ఎనిమీ ప్రాపర్టీస్‌పై వివరాలను అడిగి తెలుసుకున్నారు కేంద్రమంత్రి బండి సంజయ్. ముఖ్యంగా కొత్వాల్‌గూడ, మియాపూర్ పరిధిలో ఉన్న వందలాదిఎకరాలఎనిమీ ప్రాపర్టీస్‌పై పురోగతి ఏంటని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి సర్వే నంబర్ల వారీగా పురోగతిని వివరించారు. కొన్ని స్థలాలు అన్యాక్రాంతం అయ్యాయని, మరికొన్ని చోట్ల రైతులు ఆక్రమించుకున్నారని తెలిపారు. ఇది ఇలావుండగా, ప్రధాని మోడీ కులంపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు బండి సంజయ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మరో డైవర్షన్ పాలిటిక్స్ కు తెరలేపిందని ఇందులో భాగంగానే సీఎం రేవంత్ ప్రధాని మోడీ కులంపై వ్యాఖ్యలు చేశారన్నారు. ప్రధాని మోడీపై సీఎం రేవంత్ చేసిన పరిశోధన పూర్తిగా విఫలమైందన్నారు బండి సంజయ్. ఎందుకంటే 1994లో గుజరాత్ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే మోడీ కులాన్ని ఓబీసీ జాబితాలో చేర్చారని గుర్తు చేశారు. ఈ విషయాన్ని రేవంత్ మర్చిపోయారని మండిపడ్డారు. మోడీ కులంపై మాట్లాడిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఏ కులానికి చెందినవారు? ఆయన మతం ఏంటో చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీతోపాటు ఆయన కులం,మతం కూడా సీఎంకి తెలియదా? అంటూ ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ తాత ఫీరోజ్ జహంగీర్ అని అన్నారు.

**హిందూ సంప్రదాయంలో కులం తండ్రి ద్వారా వస్తుంది**

హిందూ సంప్రదాయంలో కులం తండ్రి ద్వారా వస్తుందున్నారు బండి సంజయ్. ఇప్పుడు ఎవరు చట్టపరంగా మతం మారఎ్చుకున్నారో అనే చర్చ చేయాలనుకుంటే.. సీఎం రేవంత్ రెడ్డి ముందుగా 10 జన్‌పథ్ నుంచి ప్రారంభించాలన్నారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ఎంత దృష్టి మరలించాలని ప్రయత్నించినా అది పనిచేయదన్నారు. ఇప్పటికే బీజేపీ తరపున తమ నిర్ణయం చెప్పామన్నారు. బీసీ జాబితాలో ముస్లింలను ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకోమని అలాంటి ప్రయత్నం చేస్తే అడ్డుకుంటామని బండి సంజయ్ స్పష్టం చేశారు.

# 42శాతం రిజర్వేషన్లు ఏ లెక్క?

మొదటిపేజీ తరువాయి..

సూచించారు.గ్రామాల వారీగా ఏ కులంలో ఎంత జనాభా ఉందో ప్రభుత్వం బయటపెట్టాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఇప్పటి వరకు ప్రభుత్వం బయపెట్టలేదని, దాన్ని కూడా వెంటనే బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. తద్వారా లెక్కలు సరైనవా కావా అన్నది ప్రజలు తేల్చుకోగలుగుతారని తెలిపారు. సర్వే లో పాల్గొని వారికి మరోసారి అవకాశం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, రీ సర్వేకు సంబంధించి విస్తృతంగా ప్రచారం చేయాలని , టోల్ ఫ్రీ నెంబరులో ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ బీసీల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిందని, అందులో భాగంగానే బీఆర్ఎస్ పార్టీ పదవుల్లో బీసీలకు 51 శాతం అవకాశాలు కల్పిస్తున్నదని గుర్తు చేశారు. 2014 సమగ్ర కుటుంబ సర్వే ద్వారా తేలిన జనాభా ప్రకారం నిధులు ఖర్చు చేసుకున్నామని చెప్పారు. బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ ఉంటే అభివృద్ధిలో భారత్ ఎప్పుడో అమెరికాను దాటిపోయేదని అభిప్రాయపడ్డారు. తెలంగాణ జాగృతి సంస్థ బీసీలకు న్యాయం కోసం పోరాటం చేస్తుందని, సామాజిక దృక్పథంతో పనిచేస్తున్న సంస్థ తెలంగాణ జాగృతి అని చెప్పారు. జాగృతి పోరాటాల వల్లనే అసెంబ్లీలో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు, బతుకమ్మ పండగకు రాష్ట్ర హోదా సాధ్యమయ్యిందని గుర్తు చేశారు.

# పది పరీక్షల నిర్వహణకు పటిష్ట భద్రత

- **పరీక్షా సెంటర్ల వద్ద 8వేలకు పైగా సీసీ కెమెరాలు**
- **40 మంది సిబ్బందితో కమాండ్ సెంటర్**

హైదరాబాద్- నీలగిరివార్త :

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో వచ్చే నెల 5వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. అయితే ఈ పరీక్షల్లో పారదర్శకత కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాట్లు చేస్తున్న పరీక్ష కేంద్రాల్లో 8 వేలకిపైగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళికి వివరించారు. ఇప్పటికే ప్రారంభమైన ఇంటర్ ప్రయోగ పరీక్షలపై పర్యవేక్షణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందనీ, వాటిని బోర్డులోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేశామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా కఠినమైన నిఘా ఉంటుందని వివరించారు. దేశ వ్యాప్తంగా ఉన్న విద్యా వ్యవస్థలకు ఇదొక ఉదాహరణగా నిలుస్తుందని ఆయన వివరించారు. ప్రభుత్వ, ప్రైవేట్, రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలలో ఏర్పాటు చేసిన 8 వేలకి పైగా కెమెరాలను పర్యవేక్షించడానికి 40 మంది సిబ్బందితో ఓ కమాండ్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మార్చి 5 నుంచి 25 వరకు జరగనున్న సమయంలో పారదర్శకత, సమగ్రత, భద్రతను నిర్ధారించడం ఈ నిఘా వ్యవస్థ ప్రధాన లక్ష్యం. ఈ మేరకు విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వర్‌రావు, జ్యోత్స్నారెడ్డి పరీక్ష కేంద్రాల్లో కెమెరా వ్యవస్థ పనితీరును పరిశీలించారు. ఇంటర్ పరీక్షల్లో అవకతవకలకు పాల్పడకుండా లీకేజీలను నివారించడానికి, పరీక్ష మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండేలా ఏకకాలంలో పర్యవేక్షించడానికి వీలు కల్పిస్తుంది. ఎస్ఎస్‌సీ హిందీ ట్రాన్స్‌లేటర్స్ పేపర్ 1 ఫలితాలు వచ్చేశాయ్.. ఎంత మంది క్వాలిఫై అయ్యారంటే? స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన కంబైన్డ్ హిందీ ట్రాన్స్‌లేటర్స్ పరీక్ష ఫలితాలు తాజాగా విడుదలయ్యాయి. ఈ మేరకు కమషన్ ప్రకటనను జారీ చేసింది. కంబైన్డ్ హిందీ ట్రాన్స్‌లేటర్స్ (పేపర్-1) పరీక్ష డిసెంబర్ 9న దేశవ్యాప్తంగా కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ఆన్‌లైన్ పద్ధతిలో నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్ష ద్వారా మొత్తం 312 ఖాళీలు భర్తీ చేయనున్నారు. పేపర్ 1లో క్వాలిఫై అయిన వారికి పేపర్2 (డిస్క్రిప్టివ్) పరీక్షకు హాజరు కావడానికి అవకాశం ఉంటుంది. పేపర్‌లో మొత్తం 2145 మంది అభ్యర్థులు షార్ట్‌లిస్ట్ చేసినట్లు కమిషన్ వెల్లడించింది.



# మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పులకుప్పలుగా మార్చారు

- **రహదారుల అభివృద్ధి కేంద్రం వేల కోట్లు**
- **విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**

**నల్లగొండ- నీలగిరివార్త :**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు రాష్ట్రం మిగులు బడ్జెట్‌గా ఉందని, ఆ తరువాత అప్పులకుప్పలుగా మార్చారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణకు కేంద్రం నిధులు కేటాయించడం లేదన్నది పూర్తిగా అవాస్తమన్నారు. తెలంగాణకు ఇచ్చిన నిధులపై బహిరంగ చర్చకు సిద్ధమా అని రేవంత్ ప్రభుత్వానికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. తెలంగాణలో జాతీయ రహదారుల కోసం లక్షా 20వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని అన్నారు. రూ. 80వేల కోట్ల పనులు నిర్మాణంలో ఉన్నాయని వివరించారు. కేంద్రం నుంచి రీజనల్ రింగ్ రోడ్, మెగా టెక్స్ టైల్ పార్క్, రైల్వే కోచ్ తెచ్చామని ఉద్ఘాటించారు. శనివారం నల్గొండలో కిషన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పులి సరోత్తమ్ రెడ్డిని గెలిపించాలని కోరారు. మూడు ఎన్నికల్లోనూ పోటీ చేస్తున్న ఏకైక పార్టీ బీజేపీ మాత్రమే అని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల అకాంక్షల కోసం బీజేపీ పనిచేస్తుందని అన్నారు. రూ. 7వేల కోట్లతో రామగుండంలో యూరియా ఉత్పత్తి చేసే పరిశ్రమ ఏర్పాటుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భూమి పూజ చేశారని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. ఎరువులకు సబ్సిడీ ఇస్తూ రైతులను బీజేపీ ఆదుకుంటుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు కేంద్రం ఏం ఇచ్చిందని అడగడం ఫ్యాషన్‌గా మారిందని విమర్శించారు. 2014 మిగులు బడ్జెట్‌గా ఉన్న తెలంగాణను పూర్తిగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలే దివాలా తీయించామని ఆరోపించారు. 11 ఏళ్లలో రూ.10 లక్షల కోట్లు రెండు పార్టీలు కలిసి అప్పులు చేశాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేస్తున్నారని మండిపడ్డారు. అద్భుతమైన తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని కిషన్‌రెడ్డి విమర్శించారు.

# మళ్లీ నీటి తీరువా?

మొదటిపేజీ తరువాయి..

అన్నదాతలపై ఇంత కక్షనా ? కష్టాల్లో ఉన్న కర్షకులపై కాంగ్రెస్ కు ఇంత కోపమా ? అని ప్రశ్నించారు. సాగు నీళ్లిచ్చే సోయి లేదు.పంటలుఎండుతున్నా పట్టింపు లేదు.కానీ రైతులు అష్టకష్టాలు పడుతుంటే వేధింపులా ? అని నిలదీశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రద్దుచేసిన నీటితీరువాను ఐదేళ్ల తరువాత ఇప్పుడు వసూళ్లకు తెగబడతారా ? తెలంగాణ రైతులంటే అంత అలుసైపోయారా? ఓట్లనాడు ప్రేమ ఒలకబోసి గద్దెనెక్కాక నరకం చూపిస్తారా ?? అంటూ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 2 లక్షల రుణమాఫీ సక్కగ చేయని..సన్నాసులు ఇంత దారుణానికి ఒడిగడతారా ? రైతు భరోసాకు సవాలక్ష ఆంక్షలు పెట్టి..రైతన్నను సంక్షోభంలోకి నెట్టింది మీరు కాదా?? అని ప్రశ్నించారు. పెట్టుబడి సాయాన్ని ఎగ్గొట్టి..మళ్లీ అప్పులపాలయ్యేలా చేసిన పాపం మీది కాదా కాదా అంటూ విమర్శించారు. ఆత్మగౌరవంతో బతికే అన్నదాతలపై ఈ వరుస దాష్టీకాలేంటి ? మీరు చేసిన పాపాలకు బక్కచిక్కిన రైతులపై ఈ దుర్మార్గాలేంటి ? వ్యవసాయరంగంలో సంతోషం ఆనవాళ్లు చెరిపేసి సమైక్యరాష్ట్రంలో పీడించిన సంక్షోభం ఆనవాళ్లను తెలంగాణ నేలపై మళ్లీ తెస్తామంటే రైతాంగంసహించదని సంఘటితంగా పోరాడుతది! సీఎంకుబుద్ధి చెప్తరు అని కేటీఆర్ హెచ్చరించారు.

# ఆఖరి సీఎం అయినా పర్వాలేదట!

మొదటిపేజీ తరువాయి..

ఆధారంగా రాజ్యాంగ ఫలాలు ఇవ్వాల్సి వస్తే బహుశా నేనే చివరి సీఎం అవుతానేమో? అలా అయినప్పటికీ నాకు ఇబ్బంది లేదు.ఖచ్చితంగా మా నాయకుడు కోరుకున్న లక్ష్యాన్ని నెరవేర్చిన వ్యక్తిగా నాకు జీవితకాల సాఫల్యం ఉంటుంది. దశాబ్దాలపాటు అధికారానికి దూరంగా ఉండి. ప్రభుత్వ ప్రయోజనాలకు దూరంగా ఉన్నవారికి న్యాయం జరిగితే అంతకుమించిన ఆనందం నాకు ఇంకొకటి వేరే ఏముంటుందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. అయితే రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై భారత రాష్ట్ర సమితి ప్రతికూలంగా స్పందిస్తుండగా కాంగ్రెస్ పార్టీ మాత్రం అనుకూలంగా వ్యాఖ్యలు చేస్తోంది. మరోవైపు ఇటీవల నిర్వహించిన బీసీ గర్జనలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఈ రాష్ట్రానికి చివరి రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ మాత్రమే నని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా తను చివరి సీఎం ఐనా పర్వాలేదని వ్యాఖ్యానిస్తున్నారు.అంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వాస్తవం బోధపడిందా? అందువల్లే ఆయన అలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారా? అని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

# నెట్‌జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం

మొదటిపేజీ తరువాయి..

భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకునే ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలు ఉంటాయి. పర్యావరణ పరిరక్షణ కోసం ఇప్పటికే కొన్ని నిర్ణయాలు తీసుకున్నాం. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెంచేలా మినహాయింపుని చ్చాం. రాష్ట్ర ఆదాయం తగ్గుతుందని తెలిసినా.. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఈవీ పాలసీ తీసుకొచ్చాం. హైదరాబాద్ నగర మౌలిక సదుపాయాలను మరింత పెంచేలా రూ.10 వేల కోట్లను కేటాయించాం. మూసీ సుందరీకరణ చేపట్టాం. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో స్థిరాస్తి రంగం ఆశించిన స్థాయిలో ఉంది. స్థిరాస్తి వ్యాపారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది' అని భట్టి అన్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త



తెలుగు దిన పత్రిక మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

ఆదివారం 16-2-2025

03

## షబ్బీర్ అలీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మెడికల్ రాజ్


**ఘనంగా 69వ జన్మదిన వేడుకలు...**

**మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన రక్తదానం అందజేశారు..**

**అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.**

**రక్తదానం చేసిన వారికి ప్రశంస పత్రాలు అందించారు..**

**అందరితో కలిసి భోజనం చేసిన షబ్బీర్ బాయ్..**



ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 నీలగిరి వార్త..

కామారెడ్డి పట్టణ కేంద్రంలో శనివారం రోజున కాంగ్రెస్ ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ గారికి రామ్ రెడ్డి మాజీ ఎంపీటీసీ మెడికల్ రాజు శాలువాతో సన్మానం చేసి బొకే అందజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో స్నేహితులు సుందర్. ఆనంద్. మహేష్. రమేష్. లక్ష్మీనారాయణ. సురేష్. శివాజీ. రాంగోపాల్. రాము. సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కైతలాపూర్ సమీపంలో గుర్తుతెలియని హిజ్రా మృతదేహం



కూకట్ పల్లి ఫిబ్రవరి 15 నీలగిరి వార్త

కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కైతలాపూర్ సమీపంలో గుర్తు తెలియని హిజ్రా మృతదేహం చూసిన స్థానికులు కూకట్ పల్లి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని క్లూస్ టీం డాగ్ స్క్వాడ్ తో ఆధారాలు సేకరించారు . హిజ్రా మృతదేహం కుళ్ళిపోయిన స్థితిలో ఉండటంతో చనిపోయి చాలా రోజులు అయ్యి ఉంటుందని పోలీసులు నిర్ధారణకు వచ్చారు. ఎవరైనా చంపి వేశారా లేదంటే ఆత్మహత్య అయి ఉంటుందా అనే కోణాలలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మీడియాకు తెలిపారు.

## కారు ఢీకొని ద్విచక్ర వాహనదారుడి మృతి



కూకట్ పల్లి ఫిబ్రవరి 15 నీలగిరి వార్త

పంజాగుట్టలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది కారు ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి చెందారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐ టి సి కాకతీయ ఎదురుగా శనివారం మధ్యాహ్నం ఈ సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బహదూర్ పురకు చెందిన నజీర్ అల్వాల్ నుంచి జూబ్లీహిల్స్ వైపు వెళ్తున్నాడు. అదే మార్గంలో వెనుక నుంచి అతివేగంగా దూసుకొచ్చిన హెూండా సిటీ కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన నజీర్ అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కార్ డ్రైవర్ హరిఫ్ ను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పంజాగుట్ట పోలీసులు తెలిపారు.

## వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కూకట్ పల్లి ఫిబ్రవరి 15 నీలగిరి వార్త

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వేణుగోపాలస్వామి జాతర బ్రహ్మోత్సవాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ వేద పండితుల మంత్రోచ్చారణలతో శ్రీశైలం గౌడ్ ని ఘనంగా సత్కరించారు. అనంతరం శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ శ్రీ వేణుగోపాలస్వామి ఆశీస్సులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని వేణుగోపాల స్వామిని మొక్కుకున్నట్లు తెలిపారు దైవ సన్నిధిలో భక్తజనాలు అధికంగా ఉండడం చూస్తుంటే చాలా సంతోషంగా కన్నుల విందుగా ఉందని ఆయన అన్నారు. రాబోయే కాలంలో వేణుగోపాల స్వామి దేవాలయాన్ని ఇంకా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఆయన ఆలయ అధికారులకు తెలిపారు.

## దత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్ట పాల్గొన్న బండి రమేష్



కూకట్ పల్లి ఫిబ్రవరి 15 నీలగిరి వార్త

కూకట్ పల్లి నియోజకవర్గం లోని భరత్ నగర్ కాలనీ హరిహర క్షేత్రం లో శనివారం దత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కు ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ హాజరయ్యారు. వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణ మధ్య అత్యంత వైభవంగా దత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్ట జరిగింది. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భరత్ నగర్ మూసాపేట బాలానగర్ కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 20నుండి జరిగే సిపిఐ గ్రామ శాఖ మహాసభలను జయప్రదం చేయండి

**రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ బరిలో నిలిచేందుకు సిద్ధంకావాలి**

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి**

దేవరకొండ నీలగిరి వార్త



ఈనెల 20నుండి జరిగే సిపిఐ గ్రామ శాఖ మహాసభలను జయప్రదం చేయాలనీ రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ బరిలో నిలిచేందుకు సిద్ధంకావాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. దేవరకొండ స్థానిక పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో సిపిఐ దేవరకొండ మండల కౌన్సిల్ సభ్యుల సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో పల్లా నర్సింహా రెడ్డి ముఖ్యతిథిగా హాజరై మాట్లాడుతూ స్థానిక సంస్థలైన ఎంపిటిసి, జడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో అధిక స్థానలలో పోటీచేసి ప్రజాసమస్యల పరిష్కారంలో ముందుండాలన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే ఎర్రజెండా గ్రామ గ్రామానికి విస్తరించాలని కోరారు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడేది సిపిఐ పార్టీ మాత్రమేనని ఆ పార్టీ అవసరాన్ని ప్రజలు గుర్తించి కమ్యూనిస్టు పార్టీలో చేరాలని కోరారు పార్టీ శ్రేణులు అన్ని గ్రామాలు తిరిగి కొత్త శాఖలు ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. దేవరకొండ నియోజకవర్గానికి సాగునీరు అందించే దిండి ఎత్తిపోతల పథకాన్ని వెంటనే పూర్తి చేయాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. ప్రభుత్వం ఇస్తున్న రైతు బంధు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు సంక్షేమ పథకాలు ఇచ్చే ప్రక్రియ వెంటనే చేపట్టి అర్హులైన వారికి ఇవ్వాలన్నారు.

ఈ సమావేశం మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి అధ్యక్షతన జరిగింది .ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు వలమల్ల ఆంజనేయులు,జూలూరి వెంకట్రాములు,గంగిడి రాంరెడ్డి,నీలా వెంకటయ్య,ఎండి మైనోద్దీన్,కిన్నెర యాదయ్య, సిపిఐ, మండల కౌన్సిల్ సభ్యులు జక్కా మాధవరెడ్డి,శ్రీపతి భూపాల్ రెడ్డి,కాటం గోవర్ధన్,తోటపల్లి నాగేష్, జూలూరి జ్యోతిబస్, కిన్నెర బారిములు,కందుకూరి శ్రీను, ఏశామోని మల్లేష్,గంగలి పార్వతాలు, సంకెపల్లి మోహన్ రెడ్డి,కానమోని వెంకటయ్య, పాత్లావత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్

**సేవాలాల్ జయంతి వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సూర్యాపేట ఆర్డీవో వేణుమాధవ్**

నీలగిరి వార్త, సూర్యాపేట:-




బంజారాల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలను సూర్యాపేట జిల్లా కేంద్రం లోని జివివి ఫంక్షన్ హాల్ నందు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాజి ఎంపిపి ధరావత్ వీరన్న నాయక్ కన్వీనర్గా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సూర్యాపేట ఆర్డీవో వేణుమాధవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాధవ్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ జయంతి ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడమే కాకుండా బంజారా ఉద్యోగులకు సెలవుదినంగా ప్రకటించారని తెలిపారు. బంజారాలకు సంత్ సేవాలాల్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంత్ సేవాలాల్ మహారాజ్ కు, మేరా మాయడికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మాట్లాడుతూ సంత్ సేవాలాల్ బంజారాల సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసం కృషి చేశారని అన్నారు. హైదరాబాదు లో నిజాం నవాబు పాలనలో గోవులను, చెట్లను పెంచారని, పర్యావరణ పరిరక్షణ కు, పరిశుభ్రతకు సేవాలాల్ ప్రాధాన్యత ఇచ్చేవారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బంజారా నాయకులు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ ఒకే జాతి, ఒకే బాట, ఒకే మాట అనే సిద్ధాంతం భోధించారని, బంజారాలు ఐక్యమత్యంతో జీవించాలని, పేదలకు, కష్టాలలో ఉన్న వారికి అండగా నిలవాలని అన్నారు. బంజారాలు తమ భాషకు, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. పెళ్లికాని అమ్మాయిల చేత తీజ్ పండుగ జరిపిస్తారని, వారికి త్వరగా వివాహం జరగాలని కుటుంబ సభ్యులు పూజలు చేస్తారని అన్నారు. బంజారాలు విద్యావంతులు కావాలని, చెడు వ్యసానాలకు దూరంగా వుండాలని సేవాలాల్ భోధించారని, బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బంజారా జాతిని ఏకంచేసి పోరాటం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్వోలు సూర్యాపేట శ్యామ్ సుందర్ రెడ్డి, పెన్ పహాడ్ లాలు, ఆత్మకూరు హరిశ్చంద్ర ప్రసాద్, చివ్వెంల కృష్ణయ్య, చిలుకూరు ఎంపిడివొ హరిసింగ్ నాయక్, కో కో కన్వీనర్ జాటోతు రాజేష్ నాయక్, మాజి కౌన్సిలర్ లు కమలా చంద్రు నాయక్, జాటోతు మకట్ లాల్, ధారాసింగ్ నాయక్, మంగ్తా నాయక్, అజయ్ నాయక్, ఛత్రు నాయక్, వెంకటేష్, నాగు నాయక్, సైదా నాయక్, విమలా భాయి, స్వప్న, లింగా నాయక్, గోపి, పాండు, బాలు నాయక్, వాంకుడోతు వెంకన్న తదితరులుపాల్గొన్నారు .

## రాష్ట్రంలో అర్హులైన వారందరికీ ఇండ్లు ,ఇండ్ల స్థలాలు ఇవ్వాలి.. కేంద్ర బడ్జెట్‌ను సవరించాలి



నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్

కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు వ్యతిరేకంగా ఉందని, వెంటనే బడ్జెట్ ను సవరించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి సభ్యురాలు మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు.శనివారం హుజూర్ నగర్ లోని సిపిఎం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారాం ప్రవేశపెట్టిన బడ్జెట్లో వ్యవసాయ కూలీలకు, రైతులకు,కార్మికులకు, మహిళలకు, విద్య,వైద్యం, ఉపాధి వంటి అనేక రంగాలకు నిరాశ జనకంగా ఉందన్నారు. ఈ బడ్జెట్ కేవలం కార్పొరేటర్లకు అనుకూలమైన బడ్జెట్ అని విమర్శించారు. వెంటనే బడ్జెట్ సవరించి అన్ని రంగాలకు సరైన రీతిలో బడ్జెట్ కేటాయించకపోతే క్షేత్రస్థాయి నుండి ప్రజా తిరుగుబాటు తప్పదన్నారు. రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఇండ్లు,స్థలం ఇవ్వాలని, ప్రభుత్వం ఈ విషయంలో రాజకీయ జోక్యం చేసుకోరాదని ప్రతి పేదవాడికి ఇల్లు అందేలా చూడాలన్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో వేలాదిమందికి ఇండ్లు లేక చిన్న,చిన్న గదులలో రెండు, మూడు కుటుంబాలవారు కాపురాలు సాగిస్తున్నారని అన్నారు. హుజూర్నగర్ పట్నంలో నాలుగు వేలకు పైగా ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలు ఉన్నాయని వారందరికీ రామస్వామి గట్టు వద్ద నిర్మిస్తున్న ఇండ్లలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లుగా మార్చి ఇవ్వాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలలో పేర్కొన్న విధంగా అన్ని పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు,జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి,దుగ్గి బ్రహ్మం,వట్టేపు సైదులు,ఐద్వా జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు తంగెళ్ల వెంకటచంద్ర,మద్దెల జ్యోతి,ఐద్వా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఇందిరాల త్రివేణి,పిండిగ, పార్టీ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, రేపాకుల మురళి, పాశం వెంకటనారాయణ, నర్సింగ్ లింగమ్మ,చిన్నం వీరమల్లు,దుగ్గి నాగమణి, పంగా వెంకటి, దుగ్గి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు



నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్..

మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో కొలువైన శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో శనివారం సందర్భంగా దేవాలయంలో భక్తుల అధికసంఖ్యలో పాల్గొన్నారు అనంతరం శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేకంగా స్వామివారికి మాన్యు సూక్తం మంత్రంతో అభిషేకం, సింధూరంతో అలంకరించి నాగవల్లీ దళాలతో సహస్త్రనామార్చన, స్వామివారికి అరటి పండ్లను పులిహోర దద్ధోజనం ప్రసాదాలను నైవేధ్యంగా సమర్పించారు తదుపరి ఆరగింపు అనంతరం నీరాజన మంత్ర పుష్పం మరియు భక్తులకు తీర్ధ ప్రసాదాలను అందజేశారు కార్యక్రమంలో అలహరి నరసింహాచార్యులు మూడుంబై అన్వేష్ కుమారాచార్యులు ,ఈవో టీవి చలపతి గురునాథం కామిశెట్టి సీతారావమ్మ, సందీప్ రెడ్డి నాగరాజు భక్తులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## కొండాపూర్‌లో అక్రమ నిర్మాణాలు సీజ్




శేరిలింగంపల్లి ( కొండాపూర్) నీలగిరి వార్త

కొండాపూర్, అనుమతులు లేకుండా విచ్చలవిడిగా అంతస్తులపై అంతస్తుల నిర్మాణాలు చేసిన పలు భవనాలను శనివారం శేర్లింగంపల్లి సర్కిల్ -20 టౌన్ ప్లానింగ్ అధికారులు సీజ్ చేశారు. శేర్లింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ ఏసీపీ వెంకటరమణ ఆధ్వర్యంలో కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండ నగర్ లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ జీషన్ ఇబ్బందితో కలిసి నాలుగు భవనాలను సీజ్ చేశారు. కాలనీలో మొత్తం 36 భవనాలను గుర్తించినట్లు, ఇప్పటికే నోటీసులు సైతం అందజేసినట్లు అధికారులు తెలిపారు. అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని సందర్భంగా హెచ్చరించారు.

**కొండాపూర్ శ్రీరాం నగర్ ఏ బి సి బ్లాక్ లు**

ఇది ఇలా ఉంటే హఫీజ్ పేట్ ఏరియాలో మాత్రమే అక్రమ భవనాలను సీజ్చేశారు. కానీ శ్రీరాంనగర్ ఏ బి.సి బ్లాక్ లలో కొన్ని వందల భవనాలు అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి మరి . వీటి సంగతి ఎంటి ? అని స్థానికు లు ప్రశ్నిస్తున్నారు.

## ప్రతిక్షణం ప్రజల కోసమే ప్రభుత్వ విప్ "ఆది"

### ఎమ్మెల్యే అయినా సాదాసీదాగా ఎప్పటిలాగే ప్రజలతో మమేకం





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ శనివారం చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో శుభకార్యంలో పాల్గొని బావుసాయి పేటకు వెళ్లే క్రమంలో బండపల్లి ఊర చెరువు వద్ద మత్స్యకారులు చేపలు పడుతుండడంతో కాసేపు ఆగి చేపలు పట్టే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు అనంతరం గ్రామంలోని యువకులు వాలీబాల్ ఆడగా వారితో కలిసి సరదాగా వాలీబాల్ ఆడారు అక్కడే ఉన్న బండపెల్లి గ్రామానికి చెందిన న్యాత అనిల్ దివ్యాంగుడికి పుట్టకతో కాలు సరిగా లేక నడవడానికి ఇబ్బంది పడుతుండడం గమనించిన ప్రభుత్వ విప్ అతని ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకొని అతనికి అండగా ఉంటానని భరోసా కల్పించారు కాగ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వయంగా యువకులతో కలిసి వాలిబాల్ ఆడటం పట్ల యువకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## షబ్బీర్ అలీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ జన్మదినం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రావణ్, మండల పార్టీ అధ్యక్షుడు సుతారి రమేష్,జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ , మాజీ ఎంపిటిసి చంద్రాగౌడ్,లు కాంగ్రెస్ నాయకులతో కలిసి గజమాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ జన్మదినం సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ ను ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అభినందించి తన చేతుల మీదుగా హెల్మెట్, ప్రశంసా పత్రాన్ని అందించారు.

## అన్నమయ్యపురంలో ఆకట్టుకున్న శ్రీ"హరి"ప్రియ సంకీర్తనార్చన



శేరిలింగంపల్లి 'నీలగిరి వార్త

డా. శోభా రాజు ఆధ్వర్యంలో ప్రతి శనివారం జరుగు తున్న అన్నమ స్వరార్చనలో భాగంగా లి శ్రీహరిప్రియలి "పొడగంటిమయ్యా మిమ్ము, ఆకటి వేళల, వెంకటాచల నిలయం, హరి మన తుమి, ఇంత చక్కని పెండ్లి కొడుకు, గోవిందాశ్రిత, అదివో అల్లదివో, భో శంభో" అనే బహుళ ప్రాచుర్యం పొందిన సంకీర్తనలు భక్తితో పాడగా వారి శిష్య బృందం "ఇందు మద్దాలి, పి. నమ్రత, శ్రీశైవి కే., సుదర్శన్ కే., నీవన్. వై, జైవిక్. వై, సంతోష్ కుమార్ నారాయణం" సంయుక్తంగా "బ్రహ్మమొక్కటే, తిరు తిరు జవరాల, అన్ని మంత్రములు ఇందే" అనే ప్రసిద్ధ అన్నమయ్య సంకీర్తనలకు తమ గాన మాధుర్యాన్ని అందించి అందరి ప్రశంసలు పొందారు. వీరికి కీబోర్డ్ మీద కరుణాకర్ కే. , తబల మీద గజేంద్ర వాయిద్య సహకారం అందించారు. అనంతరం శోభా రాజు ఒక్క చక్కని అన్నమయ్య సంకీర్తనకు వివరణ ఇచ్చారు. కళాకారులను అన్నమాచార్య భావనా వాహిని సంస్థ వ్యవస్థాపకురాలు డా. శోభా రాజు , సంస్థ మేనేజింగ్ ట్రస్టీ డా. నందకుమార్ జ్ఞాపికలతో సత్కరించారు. చివరిగా శ్రీ స్వర సిద్ధి వేంకటేశ్వర స్వామి వారికి అంగనలీరే మంగళ హారతులు అందించి విచ్చేసిన భక్తులందరికీ ప్రసాద వితరణ జరిపారు.

## ఘనంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ జన్మదిన వేడుకలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

ముఖ్యమంత్రి ప్రత్యేకంగా షబ్బీర్ అలీకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ మహానీయుడు సేవాలాల్ జయంతి రోజున షబ్బీర్ అలీ జన్మదినం ఉండడం ఇది ప్రత్యేకమైన రోజుగ తెలిపారు. షబ్బీర్ అలీ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్న కామారెడ్డి ప్రజలు అభిమానులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు. కామారెడ్డి చరిత్రలోనే మొదటి సారిగా తమ అభిమాన నాయకుని జన్మదినంలో ఉమ్మడి జిల్లాలో రికార్డుగా 436 మంది రక్తదానం చేసి తమ ప్రియ తమ నాయకుని పై ఉన్న ప్రేమ అభిమానాన్ని చాటు కున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మాజీ మంత్రి మహ్మద్ అలీ షబ్బీర్ 69వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ కార్యకర్తలు, తెలంగాణ వ్యాప్తంగా ముఖ్యంగా హైదరాబాద్,కామారెడ్డి జిల్లా కామారెడ్డి నియోజకవర్గము మరియు కామారెడ్డి పట్టణంలో వేడుకలు ఘనంగా జరి గాయి. ఆసుపత్రిలో పండ్లుపెట్టారు మరియు కార్యకర్తలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. షబ్బీర్ అలీ అనుచరులు హైదరాబాద్ మరియు కామారెడ్డిలో, ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్‌లో వరుస కార్యక్రమాలను నిర్వహిం చారు,కామారెడ్డిలో పెద్ద ఎత్తున రక్తదాన శిబిరం తో సహా వందలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు, మద్దతుదారులు మరియు విద్యార్థులు పేద రోగులకు రక్తదానం చేశారు.
కామారెడ్డి చరిత్రలో తొలిసారిగా తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం ఒకే శిబిరంలో సుమారు 436 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు శిబిరాన్ని పర్యవేక్షించిన డాక్టర్ బాలు తెలిపారు. రక్తదాన శిబిరంతో పాటు కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, మాచారెడ్డి, దోమకొండ, బీబీపేట్, భిక్నూర్‌లో పేద ప్రజలకు అన్నదానం, పండ్లు, పాలు పంపిణీ చేశారు. కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డి అసెంబ్లీ సెగ్మెంట్లలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా ఆహారం, పండ్లు, దుప్పట్ల పంపిణీ చేపట్టారు. షబ్బీర్ అలీ మద్దతుదారులు కాంగ్రెస్ నాయకుడికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ తెలంగాణలోని వివిధ ప్రాంతాలలో, ముఖ్యంగా కామారెడ్డి



జిల్లాలోని ప్రధాన ప్రదేశాలలో పలు సేవ కార్యక్రమాలు చేపట్టారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని మంత్రులు స్పీకర్ మరియు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు జాతీయ నాయకులు ఇతర సీనియర్ నేతలు షబ్బీర్ అలీకి శుభాకాంక్షలు తెలిపారు. పారిశ్రామికవేత్తలు, వ్యాపా రవేత్త లు, విద్యావేత్తలు, పాత్రికేయులు సహా వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు షబ్బీర్ అలీకి ఫోన్‌లో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలువురు కామారెడ్డిలోని ఆయన ఇంటికి వచ్చి షబ్బీర్ అలీకి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి సంబురాలు చేసుకున్నారు.
ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ నా అభిమానులకు కార్యకర్తలకు నా పుట్టినరోజు వేడుకలు జరుపుకో వద్దని కోరాను కానీ నా అభిమానులు కార్యకర్తలు నా పుట్టిన రోజు సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తదానం చేసి ఒకరికి ప్రాణదానంగా పుట్టినరోజు మలి చిన దానికి నా కార్యకర్తలకు నా అభిమానులకు హృదయ పూర్వక ధన్యవాదాలు మరియు నా అభిమానుల కార్యకర్తల ప్రేమాభిమానాలకు నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను అన్నారు. తన జీవితాంతం తెలంగాణ ప్రజలకు ముఖ్యంగా కామారెడ్డికి సేవ చేస్తూనే ఉంటానని ఆయన పునరు ద్ఘాటించారు. దాతలకు సర్టిఫికెట్లు, జ్ఞాపికలను హెల్మెట్లనుపంపిణీచేసి నిరు పేద రోగులకు రక్తదానంచేసినందుకుకృతజ్ఞతలు తెలిపారు.

## విద్యా వ్యాపారులకు ఈ ఎన్నికలు గుణపాఠం కావాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

విద్యా వ్యాపారం చేస్తు విద్యారంగాన్ని భ్రష్టు పట్టించిన వారికి ఈ ఎన్నికలు గుణపాఠం కావాలని కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణ అన్నారు. శనివారం ఆయన జగిత్యాల, ధర్మపురి, రాయికల్, కోరుట్ల, మేట్‌పల్లి పట్టభద్రులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనాల్లో ఆయన పాల్గొన్నారు. జగిత్యాలలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ ఈ సారి జరుగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సామాన్య కుటుంబం నుండి వచ్చిన విద్యావేత్తకు కార్పోరేట్ స్థాయిలో విద్యాసంస్థలు ఏర్నాటు చేసి విద్యా వ్యాపారాలు చేస్తున్న వారి మధ్య జరుగుతున్నాయన్నారు. విద్యార్థుల ఊసురు పోసుకుని, వారి తల్లిదండ్రులను పీడించి వందల కోట్ల రూపాయలు, వేల కోట్ల విలువగల ఆస్తులను సంపాధించి వాటిని కాపాడుకోవడానికే ప్రజాసేవ చేస్తామనే ముసుగు కప్పుకుని ఈ ఎన్నికల్లోకి వచ్చారని అలాంటి వారికి తగిన బుద్ధి చేప్పాలని ఆయన కోరారు. సైకిల్ మీద వెళ్లి ట్యూషన్లు చెప్పి వందల కోట్లు ఎలా సంపాధించాడో విద్యావంతులందరికి తెలిసిన విషయమైనన్నారు. ఉత్తర తెలంగాణ వ్యాప్తంగా ప్రతి జిల్లాలో కార్పోరేట్ స్థాయిలో విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తు అధిక ఫీజులు వసూలు చేస్తు విద్యార్థుల జీవితాలతో, ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు చాలీచాలనీ జీతాలు ఇస్తు వారిచే వెట్టిచాకిరీ చేయించుకుంటు వారి జీవితాలతో ఆడుకుంటున్న వ్యక్తులకు ఈ ఎన్నికల్లో పట్టభద్రులు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఇలాంటి వ్యక్తుల వలనే విద్యావ్యాపారం అయి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యా దూరం అయిందని హరికృష్ణ ఆవేదన వ్యక్తం చేసారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు, నిరుద్యోగులకు, పట్టభద్రులకు న్యాయం చేయాలని అసిస్టెంట్ ప్రొఫెషర్ ఉద్యోగానికి రాజీనామా చేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిలిచానన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణలోని పట్టభద్రులు ఉపాధి అవకాశాలు లేక, ఉద్యోగాలు రాక నిరుద్యోగులుగా మిగిలిపోతుంటే స్వరాష్ట్రం వస్తే వారికి మేలుజరుగుతుందని, ఉపాధి, ఉ



ద్యోగావకాశాలు మెరుగుపడుతాయని ఆశిస్తే అది నిరాశనే మిగిల్చిందన్నారు. ప్రత్యేక రాష్ట్రం కొంత మంది రాజకీయ నాయకులకే లాభం చేకూర్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. మేధావులైన ప్రజలు తమ ఓటుతో లబ్ధి పొందుతున్న వారికి తగిన గుణపాఠం చెప్పి గ్యారెంటిలతో మోస పూరిత వాగ్దానాలు చేసిన పార్టీకి ఓట్లు వేసి మరో సారి మోసపోయారన్నారు. ఈ ఎన్నికలు అలా కాకుండా ఉండాలని, మోసపూరిత హామీలు ఇస్తున్న విద్యా వ్యాపారులకు బుద్ధి చేప్పే విధంగా తీర్పు ఇవ్వాలని పట్టభద్రులకు, నిరుద్యోగులకు, యువతకు ఆయన పిలుపు నిచ్చారు. మీ సమస్యల గురించి ప్రశ్నించే గొంతుకగా, సమస్యల పరిష్కరానికి కృషి చేసే వాడిగా, మీలో ఒక్కడిగా, మీ వాడిగా, మీ ఇంటి బిడ్డగా, మీ అన్నగా, తమ్ముడిగా మీ ముందుకు వచ్చిన తనకు అండగా నిలిచి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రసన్న హరికృష్ణ విజ్ఞప్తి చేసారు.

## బంజారాల్లో సామాజిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక చైతన్యాన్ని, దేశభక్తిని నింపిన మహనీయుడు సంత్ సేవాలాల్ మహరాజ్



కూకట్ పల్లి ఫిబ్రవరి 15 నీలగిరి వార్త

తండాలను గ్రామ పంచాయితీలుగా చేసి సంత్ సేవాలాల్ మహారాజ్ కలలుగన్న తండా రాజ్యాన్ని కేసీఆర్ నిజం చేశారు. అని బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. భారతదేశ ప్రజల కోసం తన జీవితాన్ని ధారబోసిన సేవాలాల్ మహారాజ్ సేవలను గుర్తిస్తూ. హైదరాబాద్ నగరంలో సేవాలాల్ మహారాజ్ పేరిట బంజారా భవనాన్ని కేసీఆర్ నిర్మించారు. అని ఆయన గుర్తు చేశారు. సేవాలాల్ జయంతికి ప్రత్యేక నిధులు కేటాయించి. వారి జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకుని వారిని గౌరవించుకున్నాం. వీరుడిగా, సంఘసంస్కర్తగా, దార్శనికుడిగా, వైతాళికుడిగా ప్రజల హృదయాల్లో సజీవంగా నిలిచిపోయిన సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా వారికి మా ఘన నివాళులు అర్పిస్తున్నట్లు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.

## ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీ తీసుకురావాలి


### మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ , ఉపాధ్యక్షులు లక్ష్మణరావు ఠాకూర్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నాగిరెడ్డిపేట్ కాంగ్రెస్ పార్టీ మండల మీటింగ్ గౌరవ ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ ఎలక్షన్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ తీసుకురావాలని ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎమ్మెల్సీ నరేందర్ రెడ్డిని ఎక్కువ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ నాగిరెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, మండల ఎస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ ఠాగూర్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, కార్యదర్శి కిష్టయ్య, మైనార్టీ అధ్యక్షులు హిమాం, ఏఎంసీ డైరెక్టర్లు తెలుగు నాగేశ్వర్ ఆరిఫ్ కోఆర్డినేటర్లు పారుక్ బాయ్ సంజీవులు ప్రభు గౌడ్ మహేష్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు గులాబ్ హుస్సేన్ శ్రీరామ్ గౌడ్ సన్నీ ప్రశాంత్ కాంగ్రెస్ పార్టీ విలేజ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలలో పిల్లలపై జరిగే లైంగిక దాడులను ఉపాధ్యాయులు అరికట్టే దిశగా చర్యలు తీసుకోవాలి




కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

పాఠశాలలలో పిల్లలపై జరిగే లైంగిక దాడులను అరికట్టే దిశగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని విక్టర్ సూచించారు. కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోనే ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న ఫోక్సో చట్టం పైన ఎంపీయుపిఎస్ స్కూల్స్ కి నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్స్ అందరికి కూడా బ్యాడ్జెస్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి స్రవంతి, కమిటీ శ్రీమతి స్వర్ణలత, యూనిసెఫ్ సిబ్బంది, బాల్ రక్షాబంధన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహమ్మద్ షబ్బీర్ అలీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మున్సిపల్ చైర్మన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ శాఖ ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ కౌన్సిలర్లు, పాత శివ కృష్ణమూర్తి, చాట్ల వంశీ, తయబా సుల్తానా సలీం, పిడుగు మమతా సాయిబాబా, అన్వర్ అహ్మద్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ అనుబంధ ఆలయానికి తాళం అసంతృప్తి వ్యక్తం చేసిన శివ స్వాములు

### కేదారేశ్వర ఆలయానికి తాళంతో అసహనం వ్యక్తం చేశారు



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ కేదారేశ్వర స్వామి ఆలయం సూర్యోదయానికి ముందు సమయంలో మూసి ఉండడంతో దర్శనానికి వెళ్లిన శివ స్వాములు అసంతృప్తి వ్యక్తం చేశారు. బ్రహ్మ ముహూర్త కాలంలో ప్రతిరోజు పూజలు నిర్వహిస్తామని కానీ ఆలయ అధికారులు తాళం వేశారని నిరసన తెలిపారు.ప్రతి రోజూ బ్రహ్మ ముహూర్తం లో తాళం తీయాలని కోరారు. సూర్యోదయం తర్వాత ఆలయం ద్వారాలు తెరుచుకోవడం ఏంటని ఇది ఆలయ అర్చకులు అలసత్వానికి నిదర్శనమని భక్తులు చెప్తున్నారు. దీనిపై శివ స్వాములు ఆలయ అధికారులను వివరణ కోరగా ఆలయంలో కొందరు వ్యక్తులు అనుమతి లేకుండా ప్రవేశించి వీడియోలు ఫోటోలు చిత్రీకరిస్తున్నారని అందుకే తాళం వెయ్యాల్సి వచ్చిందని సమాధానం ఇచ్చారు. దీనిపై శివ స్వాములు స్పందిస్తూ ఆలయంలో సిబ్బందిని ఏర్పాటు చేస్తే ఇలాంటి పొరపాట్లు జరగకుండా ఉంటాయని వెంటనే సిబ్బందిని ఏర్పాటు చేసి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని కోరారు.

## హన్మక్కపల్లి మరియు కాషాయపల్లి గ్రామాలలో వరి పంట పరిశీలన

### మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్





**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ హన్మక్కపల్లి మరియు కాషాయపల్లి గ్రామాలలో వరి పంట పరిశీలన చేయడం జరిగింది. అలాగే ఆన్లైన్లో పంట నమోదు చేయడం జరిగింది వరి లో మొవ్వి పురుగు మరియు అగ్గి తెగులు జింక్ పోషక లోపం గుర్తించడం జరిగింది.దీని నివారణకు కార్తప్ హైడ్రో క్లోరైడ్ 4 జీ గుళికలు 8 కేజీ / ఎకరా క్లోరాంత్రని లిప్రోలీన్ 4జి 4 కేజీ / ఎకరా క్లోరాంత్రనిలిప్రోలీన్ 120 / ఎకరా పిచికారీ చేయవలెను అగ్గి తెగులు నివారణకు ట్రైసైక్లోజోలు 120 గ్రాములు/ ఎకరా పాము పుడా తెగులు హెక్సకనాజోలు 200 ఏం ఎల్/ ఎకరా జింక్ లోపం కోసం జింక్ సల్ఫేట్ 500 గ్రాములు / ఎకరా పిచికారీ చేయవలెను అలాగే వరి పొలంలో చవుడు ఉంటే మరియు ఎదుగుదల లోపిస్తే 19-19-19 2 కేజీ / ఎకరా పిచికారీ చేయాలి మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్ వ్యవసాయ విస్తరణ అధికారి రాజు మరియు రైతులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఇటీవల పాల్గొనని వారికి మరొక అవకాశం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో ఇటీవల పాల్గొనని కుటుంబాల వివరాలు ఈ నెల 16 నుండి 28 వరకు నమోదు చేసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల నిర్వహించిన సర్వే లో నమోదు చేసుకొనని కుటుంబాల వివరాలు ఎంట్రీ చేసుకునే విధంగా ప్రభుత్వం మరొక అవకాశం కల్పించిందని తెలిపారు. సర్వే కు సంబంధించిన కుటుంబ వివరాలు నమోదు చేసుకునేందుకు మండల అభివృద్ధి అధికారి కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లోని ప్రజా పాలన సేవా కేంద్రాల్లో నిర్ణీత పొఫార్మాలో పూర్తి వివరాలు నమోదు చేసుకోవచ్చును. లేదా ప్రభుత్వం ఇట్టి విషయంలో ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ నెంబర్ 040- 21111111 నకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వివరాలు తెలియజేయవచ్చని, లేదా ప్రభుత్వ వెబ్ సైట్ నుండి దరఖాస్తును డౌన్ లోడ్ చేసుకొని పూర్తి వివరాలు నమోదు చేసి ప్రజాపాలన సేవా కేంద్రంలో అందించవచ్చని ఆ ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇసుక అక్రమ దందా అంటూ తప్పుడు ప్రచారాలు

### చట్ట పరంగా చర్యలు తీసుకుంటాం..ఎమ్మార్వో సుజాత

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి గ్రామంలోని మూల వాగులో ఇసుక రీచ్ ఏర్పాటు చేయగా కొంతమంది వ్యక్తులు ఇసుక అక్రమ రవాణా అంటూ తప్పుడు ప్రచారాలను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేస్తున్నారని అలాంటి అవస్తవాలను ప్రజలెవరు నమ్మవద్దని రూరల్ తహసిల్దార్ సుజాత ఒక ప్రకటనలో తెలిపారు ట్రాక్టర్ యజమానులకు కూలీలకు డబ్బుల వ్యవహారంలో జరిగిన వాగ్వాదంలో ఓ వ్యక్తి ఇసుక అక్రమ రవాణా అంటూ వీడియోను తీసి సోషల్ మీడియాలో



ప్రచారం చేశారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారాలు చేయొద్ద%శీ%టూ హెచ్చరించారు..

## వినతి పత్రం ఐ వి ఎఫ్ నాయకులు

**నీలగిరివార్త :-**

తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన , నోటిఫికేషన్ లో క్లాసు 3 ( ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ మరియు వ్యాములో ఇంతకు ముందు పదువులు అనుభవించిన, ఇప్పుడు పదవి అనుభవిస్తున్న వ్యక్తులకు పోటీ కి అనర్హత) కి సంబంధించి అభ్యంతరం వ్యక్తం చేస్తూ , వెంటనే క్లాస్ 3 అంశాన్ని తొలిగించడం లేదా మళ్ళీ కొత్త నోటిఫికేషన్ విడుదల చేయాల్సిందిగా ఆర్య వైశ్య మహాసభ ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ తోడు పునూరి చంద్రపాల్ మరియు కమిషనర్ %c% ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ ఆఫీస్ లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అదే విధంగా సంబంధించిన పత్రాలతో కోర్టులో రిట్ పిటిషన్ వేయడం జరిగింది. ఇందుకు సంబంధించి ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ సానుకూలంగా స్పందిస్తూ తగిన విధంగా నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర యూత్ అధ్యక్షులు కట్ట రవి కుమార్ గుప్త, రాష్ట్ర అడిషనల్ జనరల్ సెక్రటరీ కటకం శ్రీనివాస్, రాష్ట్ర యూత్ ట్రెజరర్ నరేష్ గుప్త, రాష్ట్ర సెక్రటరీ ప్రవీణ్ గుప్త



మరియు ఐవిఎఫ్ నాయకులు నాగరాజు,సాయికిరణ్,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బొడ్రాయి ఉత్సవం

### రెండో డివిజన్ ఇందిరమ్మ కాలనీలో ఘనంగా జరిగిన పోచమ్మ బొడ్రాయి ఉత్సవం

**నీలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి :ఫిబ్రవరి 15:**

రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ దంపతులు రెండో డివిజన్ ఇందిరమ్మ కాలనీలో నిర్వహించిన పోచమ్మ బొడ్రాయి ఉత్సవానికి ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. గ్రామ దేవతలకు సంబంధించిన పూజలు ఘనంగా నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ, “జానపద దేవతల పూజలు మన సంప్రదాయాలకు మూలస్థంభాలు. ఇలాంటి ఉత్సవాలు భక్తి భావాన్ని పెంపొందించి, మన సంస్కృతిని తరతరాలకు అందించేందుకు దోహదపడతాయి. ప్రజల ఐక్యతను చాటిచెప్పే ఈ వేడుకలు, అనేక సాంస్కృతిక విలువలతో నిండి ఉంటాయి,” అని వ్యాఖ్యానించారు. అలాగే, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాల గురించి ప్రస్తావిస్తూ, అందరికీ ఆర్థిక, సామాజిక అభివృద్ధి కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని హామీ



ఇచ్చారు. ప్రతి ఒక్కరి అభ్యున్నతికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు.

ఈ వేడుకకు వచ్చి, పూజలో పాల్గొన్న భక్తులు దేవతకు తాము పునీతులయ్యామని పేర్కొంటూ ఆనందం వ్యక్తం చేశారు. నానాటికీ పోచమ్మ బొడ్రాయి ఉత్సవం మరింత ఆకర్షణీయంగా మారుతూ, అందరికీ ఒక ప్రత్యేక అనుభవాన్ని అందిస్తుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, భారీ ఎత్తున గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహరాజ్ చిత్రపటానికి పుష్పాంజలి





**ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి 15**

సంత్ సేవాలాల్ మహరాజ్ గిరిజనులకు ఆరాధ్య దైవమని, గొప్ప సంఘ సంస్కర్త అని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి సందర్భంగా ఖమ్మం తెలంగాణ భవన్ లో శనివారం ఆయన చిత్రపటానికి ఎంపీ రవిచంద్ర ఎమ్మెల్సీలు కల్వకుంట్ల కవిత, తాతా మధు, మాజీ ఎమ్మెల్యేలు బానోతు మదన్ లాల్,హరిప్రియ తదితర ప్రముఖులతో కలిసి పూలు జల్లి గిరిజనులకు చేసిన సేవల్ని కొనియాడారు. సమాజంలో నెలకొన్న చెడును,మూఢాచారాలను పారదోలేందుకు, ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు,సంస్కరించేఃదుకు సేవాలాల్ చేసిన కృషిని ఎంపీ రవిచంద్ర శ్లాఘించారు.గిరిజనులు, ఆదివాసీల ఉన్నతికి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు పలు సంక్షేమ పథకాలు చేపట్టి విజయవంతంగా అమలు చేయడాన్ని ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు.ఖమ్మం పర్యటనలో భాగంగా తెలంగాణ భవన్ విచ్చేసిన ఎమ్మెల్సీ కవితకు టపాకాయలు కాల్చుతూ,తలపై బిందెలతో నృత్యం చేస్తూ మహిళలు, చప్పట్లు,కేరింతలతో పార్టీ శ్రేణులు,యువత ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు పుష్పగుచ్ఛమిచ్చి,శాలువాతో సత్కరించి కవితకు స్వాగతం చెప్పారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దిండిగాల రాజేందర్,లింగాల కమల్ రాజ్, గుండాల కృష్ణ (ఆర్జేసీ),ఉప్పల వెంకట రమణ,బమ్మెర రాం మూర్తి, పగడాల నాగరాజు, తోట రామారావు, గుండ్లపల్లి శేషగిరిరావు, పగడాల నరేందర్, తక్కళ్లపల్లి అశోక్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మధుతో కలిసి ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం



**ఖమ్మం నీలగిరి వార్త బ్యూరోఫిబ్రవరి 15**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు,మాజీ ఎమ్మెల్యేలు బానోతు మదన్ లాల్, మెచ్చా నాగేశ్వరరావు,హరిప్రియ, సీనియర్ నాయకులు దిండిగాల రాజేందర్, లింగాల కమల్ రాజ్, గుండాల కృష్ణ (ఆర్జేసీ), బమ్మెర రాంమూర్తి,గుండ్లపల్లి శేషగిరిరావు, తక్కళ్లపల్లి శేఖర్,బెల్లం వేణు,పగడాల నరేందర్ తదితరులతో కలిసి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఘన స్వాగతం పలికారు.పలు కార్యక్రమాలలో పాల్గొనేందుకు గాను ఎమ్మెల్సీ కవిత శనివారం ఉదయం హైదరాబాద్ నుంచి ఖమ్మం దానవాయిగూడెం చేరుకోగా ఎంపీ రవిచంద్ర, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మధు తదితర ప్రముఖులు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు “జై తెలంగాణ జైజై తెలంగాణ”,”వర్ధిల్లాల్లి వర్ధిల్లాల్లి కేసీఆర్ గారి నాయకత్వం వర్ధిల్లాలి”,”జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్” అంటూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.




## వివాహ వేడుకలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ నియోజకవర్గం కోనరావుపేట మండలం సుద్దాల గ్రామ బీఆర్ఎస్ శాఖ అధ్యక్షులు వంగాల శ్రీనివాస్ గౌడ్ కూతురు వివాహ వేడుకలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పార్టీ మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య, మాజీ సర్పంచ్ దేవలక్ష్మి శంకర్ సింగిల్ విండో వైస్ చైర్మన్ కాశవేణి మహేష్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కచ్చుకాయల మహేష్ ఉప్పు ఆంజనేయులు కూరగాయల మల్లేశం దుబ్బల కాంతయ్య మాసం అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు నివాస గుడిసెలు దగ్ధం

### మూడు లక్షలు ఆస్తి నష్టం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ భూంపల్లి గ్రామంలో రెండు నివాస గుడిసెలు ప్రమాద శాతం దగ్ధం అయిందని స్థానికులు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సంగయ్యడ రాజశేఖర్ మరియు సంగయ్యడ భాస్కర్ వీరిద్దరి నివాస గుడిసెలు దగ్గనమైనయని సుమారు మూడు లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని వారు అంటున్నారు. గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించారా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. లేదా అనేది మరి ఏదైనా ప్రమాదవశాతం జరిగిందా అనేది తెలియాల్సి ఉంది. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ స్పందించి వారికి నివాస గృహాలు కల్పించాలని వారికి నష్టపరిహారం అందించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు. నివాస గుడిసెలు పూర్తిగా కాలిపోవడం జరిగింది. వంట సామాగ్రి బట్టలు వివిధ వస్తువులు పూర్తిగా కాలి బూడిదయింది.

## షబ్బీర్ అలీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**

మాజీ మంత్రి ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్ , పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండ్ల రాజు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గూడెం శ్రీనివాస్ రెడ్డి , యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్ , దోమకొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు అనంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## షబ్బీ ఆలీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు, కొవ్వూరి జగన్



**నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి సుందర్:-**

ప్రభుత్వ సలహాదారు మాజీ మంత్రివర్యుల షబ్బీర్ అలీ జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావు, మాజీ నీలకంఠేశ్వర ఆలయ చైర్మన్ బాపూజీ వచనాలయం డైరెక్టర్ కొవ్వూరు జగన్ గుప్తా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# నేడు ఇస్లామిక్ బహిరంగ సభ

## ముఫ్తీ మహ్మద్ అబ్దుల్ రవూఫ్ ఖాన్ ఖాస్మీ



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, ఫిబ్రవరి15:

ఇదారా తాలీముల్ ఇస్లాం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 5:30 గం.కు నగర శివారు గొల్లగూడెంలోని మదర్సాలో గొప్ప ఇస్లామిక్ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు మదర్సా కరస్పాండెంట్ ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ ఖాన్ ఖాస్మీ తెలిపారు. ట్రస్ట్ 8 వార్శికోత్సవ సందర్భంగా జరిగే సభలో.. ఖురాన్ మీ నుండి ఏమి కోరుకుంటుంది..! అనే అంశంపై ప్రముఖ ఇస్లాం ఆధ్యాత్మిక పండితులు మహ్మద్ అబ్దుల్ ఖవీ ప్రధాన ఉపన్యాసం చేస్తారని పేర్కొన్నారు. ఆయనతో పాటు తెలుగు ఆధ్యాత్మిక ప్రసంగ కర్త ముఫ్తీ సులేమాన్ అజ్మల్, మౌలానా సయిద్ అహ్మద్ ఖాస్మీ, మౌలానా ముఫ్తీ మహ్మద్ జలాలుద్దీన్ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని వివరించారు. ఈ సందర్భంగా తమ మదర్సాలో ఖురాన్ కంఠస్థం చేసిన 11 మంది విద్యార్థులకు అతిధుల చేత సన్మానం ఉంటుందన్నారు. సభలో మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఖమ్మంతో పాటు పరిసర ప్రాంతాల ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ ఖాన్ ఖాస్మీ కోరారు.

# మరణించిన పోలీస్ కుటుంబానికి భద్రత చెక్కు అందజేసిన సిపి



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఆకస్మికంగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి పోలీస్ భద్రత నుండి మంజూరైన చెక్కును వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శనివారం అందజేసారు. వివరాల్లోకి వెళితే నర్సంపేట పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న జనార్ధన్ గత సంవత్సరం సెప్టెంబర్ 7 వ తేదిన అనారోగ్యం తో మరణించాడు. దీనితో తెలంగాణ పోలీస్ భద్రత పథకం ద్వారా మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి మంజూరు చేసిన 7లక్షల 89 వేల ల రూపాయల చెక్కులను పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా మరణించిన కానిస్టేబుల్ సతీమణి లీలకు అందజేసారు, ఈ సందర్భంగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబ స్థితిగతులపై ఆరా తీయడంతో పాటు, శాఖపరంగా రావల్సిన బెనిఫిట్లను అందజేసేందుకు తక్షణ చర్యలు గైకొనాల్సిందిగా పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో అదనపు డీసీపీ రవి,పరిపాలన విభాగం ఏవో రామకృష్ణ స్వామి, సెక్షన్ సూపరింటెండెంట్ రమాదేవి, సహాయ సిబ్బంది శ్రవణ్ పాల్గొన్నారు.

# తెలుగు వెలుగు ఉగాది పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం



హనుమకొండ నీలగిరి వార్త.

తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉగాది పండుగను పురస్కరించుకుని వివిధ రంగాలలో కృషి చేసిన, సేవలందించిన వారికి ఉగాది పూర్ణకుంభ,మహానంది,బుద్ధ పూర్ణిమ,నాట్య మయూరి, నటరాజ పురస్కారాలు అందించనున్నట్లు తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ చైర్మన్ పోలోజు రాజ్ కుమార్, జాతీయ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,కార్య నిర్వహణ కమిటీ చైర్మన్ డాక్టర్ వలబోజు మోహన్ రావు, కన్వీనర్ తుమ్మనపల్లి పూర్ణచంద్రాచార్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒరిస్సా,మహారాష్ట్ర,పాండిచ్చేరి రాష్ట్రాలకు చెందిన వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.ఈవెంట్ మేనేజర్లు,డాన్స్ మాస్టర్లు,యాంకర్లు, సాహిత్యం,రచన,కవులు, కళాకారులు, సంగీతం, నృత్యం, భరతనాట్యం,కూచిపూడి,కోలాటం, చిత్రలేఖనం, శిల్పి, నాటకం, జానపదం,మిమిక్రీ, అవధానం, విద్య, వైద్య, ఇంద్రజాలం,ముఖాభినయం, హరికథ, ఒగ్గుకథ, బుర్రకథ,రంగస్థలం కళాకారులు,వాస్తు, జ్యోతిష్యం,భక్తి,పురోహితం,యోగా, క్రీడాలు, సామాజిక సేవా,షార్ట్ ఫిలిం,పర్యావరణం పరిరక్షణ,సైన్స్ అండ్ టెక్నాలజీ, డోలక్, హార్మోనియం, భజన, కళలు,వ్యవసాయం, కరాటే,మ్యాజిక్, టీవీ నాటక కళాకారులు,యువజన, మహిళ సంఘాలు ఉపాధ్యాయ,ఉద్యోగ, విద్యార్థి, గ్రామీణాభివృద్ధి తదితర రంగాలలో ప్రతిభావంతులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు. అర్హులైన వారు మార్చి 20 లోగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం తెలంగాణలో ఏప్రిల్ 13న హైదరాబాద్ లో,ఆంధ్రప్రదేశ్ లో ఏప్రిల్ 20న విశాఖపట్నంలో జరుగునని తెలి పారు.మరిన్ని వివరాలకు 9494400158, 9100174351 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

# ఈవీఎం గోదాములను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జిల్లా గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి శనివారం పరిశీలించారు.కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లా ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి,ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించి వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ తనిఖీలో తహసీల్దార్ ఇక్బాల్, నాయబ్ తహసీల్దార్ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశాలు దిక్సూచిగా నిలుస్తాయి

**జిల్లా కలెక్టర్ డా.సత్య శారద**

**విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలెక్టర్ చిట్ చాట్**

**శనివారం జిల్లా వ్యాప్తంగా 125 పాఠశాలల్లో విద్యార్థి తల్లిదండ్రుల సమావేశాలు.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశాలు దిక్సూచిగా నిలుస్తాయని వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అభిప్రాయపడ్డారు. శనివారం వరంగల్ జిల్లా పరిధి దేశాయిపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు వారి తల్లిదండ్రులతో నిర్వహించిన పేరెంట్స్ సమావేశంలో కలెక్టర్ ముఖ్య అతిథి గా హాజరై విద్యార్థులు వారి తల్లిదండ్రులలో కలెక్టర్ చిట్ చాట్ నిర్వహించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల



మేరకు జిల్లా వ్యాప్తంగా 125 పాఠశాలల్లో శనివారం విద్యార్థి తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహించడం జరిగిందని అన్నారు.తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం పాఠశాల పటిష్టతకు విద్యార్థి వికాసానికి సమస్యల పరిష్కారానికి దిక్సూచిగా నిలుస్థాయని, ఇలాంటి సమావేశాలు విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రుల మధ్య ఆత్మీయ వారధిని నిలుస్తాయని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా పిల్లల చదువు ప్రవర్తన క్రమశిక్షణ తల్లిదండ్రులు తెలుసుకోవచ్చునని అన్నారు. పిల్లల విద్యా విధాన తీరు పై వారం లో ఒకసారి అయినా సమీక్షించాలని, పిల్లల విద్య సంబంధిత అంశాలపై ఆయా సబ్జెక్టులు బోధించే టీచర్లతో చర్చించాలని కలెక్టర్ అన్నారు. పదవ తరగతి చదివే విద్యార్థులు రానున్న పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు జిల్లా కు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణను అవలంబిస్తే విద్య తానంతట అదే వస్తుందని, విద్యార్థులకు ఉపాధ్యాయుల బోధన ఎంత అవసరమో తల్లిదండ్రుల పర్యవేక్షణ కూడా అంతే అవసరమని తెలిపారు. చదువుతో పాటు క్రీడలు వారి నైపుణ్యాలను వెలికి తీసే కార్యక్రమాలను ప్రోత్సహించాలని అన్నారు.పాఠశాలలో మధ్యాహ్న భోజన తీరుపై కలెక్టర్ అడిగి తెలుసుకునే క్రమం లో బాగుందని విద్యార్థులు తల్లిదండ్రులు తెలుపగా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తహసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ తూర్పులో ముందస్తుగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**వృక్షర్చన పోస్టర్ ఆవిష్కరించి మొక్కను నాటిన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

రేపు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మ దిన సందర్భంగా రాష్ట్రం, దేశంతో పాటు సమస్త భూగోళాన్ని నివాసయోగంగా మార్చాలని సంకల్పంతో గ్రీన్ ఇండియా చాలెంజ్ పేరుతో మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ నిర్వహిస్తున్న ఈ మహోత్తర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ప్రతి కార్యకర్త పాల్గొని మూడు మొక్కలు నాటలానే ఈ కార్యక్రమం యొక్క పోస్టర్‌ను ఈ రోజు ఉర్సు నాగమయ్య దేవస్థానంలో తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్ మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ ఆవిష్కరించారు. అనంతరం మొక్కలను నాటి సెల్ఫీ తీసి కార్యకర్తలకు ఈ కార్యక్రమం గురించి వివరించారు. ఈ విధంగా నరేందర్ మాట్లాడుతు ఈ నెల 17 న కేసీఆర్ జన్మదిన సందర్భంగా జోగినపల్లి సంతోష్ కుమార్ పిలుపునిచ్చినా మహా వృక్షార్చన కార్యక్రమం లో భాగంగా వరంగల్ తూర్పు లోని ప్రతి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఆ రోజు మూడు మొక్కలను నాటి పర్యావరణని కాపాడుకోవాలి,



ఈ మొక్కలను నాటి వాటిని మహా వృక్షాలుగా చేసి ఈ రాష్ట్రాన్ని పచ్చని తెలంగాణగా ఉంచాలని, అదేవిధంగా కేసీఆర్ జన్మదిన సందర్భంగా ప్రతి కార్యకర్త ఈ "వృక్షర్చనా" కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని నరేందర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ టి. రమేష్ బాబు, మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకురాలు, యూత్ నాయకులు, ముఖ్య నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

అధికారులందరు సమన్వయంతో పనిచేస్తూ పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. పదో తరగతి పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై కలెక్టరేట్ విసి సమావేశ మందిరంలో జిల్లా అధికారుల సమన్వయ కమిటీ సమావేశాన్ని శనివారం కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మార్చి 21నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగే పదో తరగతి పరీక్షలను సజావుగా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించాలన్నారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారని. పదో తరగతి పరీక్షలకు సంబంధించి జిల్లాలో 49 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, 9237 మంది విద్యార్థులు హాజరు కానున్నట్టు కలెక్టర్ తెలిపారు. వీరిలో 5107 మంది రెగ్యులర్ విద్యార్థులు కాగా 4130 మంది ప్రైవేటు విద్యార్థులున్నారు.

ప్రతి కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్ ను, డిపార్మెంటల్ అధికారిని, 550 ఇన్విజిలేటర్లను ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమించామని అన్నారు.17 రూట్ లను ఏర్పాటు చేసిరూట్ ఆఫీసర్లను నియమించామని కలెక్టర్ తెలిపారు. స్ట్రాంగ్‌రూమ్, పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ ఎస్ ఎస్ సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పోలీసులను ఆదేశించారు. పరీక్షల సమయంలో ఆయా కేంద్రాల పరిసరాల్లో జిరాక్సు షాపులు మూసివేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద అత్యవసర మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఆశ వర్కర్లు,



ఏఎన్ఎంలు, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని డీఎంహెచ్‌వో కు సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు సరైన సమయంలో పరీక్షాకేంద్రాలకు చేరుకునే విధంగా బస్సులను నడిపించాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద మంచినీరు, పారిశుధ్యం కల్పించాలని మునిసిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ఎన్పీడీసిఎల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష ముగిసిన తరువాత జవాబు పత్రాలను నిర్దేశించిన స్పాట్ వాల్యుయేషన్ సెంటర్‌కు చేర్చేలా పోస్టల్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేస్తూ పదో తరగి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్వో విజయలక్ష్మి, డీఈఓ జ్ఞానేశ్వర్, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, టిజి ఆర్టీసీ డిపో మేనేజర్ మోహన్, బల్దియా అదనపు కమిషనర్ జోనా, పోలీస్ సిఐ రాజు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన వాహనాలకు మరమ్మత్తులు చేపట్టాలి

**బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే**

**బల్దియా వాహన షెడ్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషనర్**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

యుద్ధప్రాతిపదికన వాహనాలకు మరమ్మత్తులు చేపట్టాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు.హనుమకొండ లోని బాల సముద్రంలో గల వాహన షెడ్ ను శనివారం కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేసి మరమ్మతులకు గురైన వాహనాల వివరాల తో పాటు షో రూమ్ లకు తరలించి మరమ్మతులకు చేపట్టపడుతున్న భారీ వాహనాల వివరాలను, ఎప్పుడు మరమ్మత్తులకు పంపించారో తేదితో సహా తెలియజేయాలని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.వెహికల్ షెడ్డులో నిరుప యోగంగా పడి ఉన్న వాహనాల జాబితా ను అందజేయాలని వాటిని వినియోగించకుండా ఉండడానికి గల కారణాలు తెలియజేయాలని చెత్త తరలింపునకు ఉపయోగించే వాహనాలలో ప్రస్తుతం వినియోగంలో ఉన్న వాహ నాలు



మరమ్మత్తులకు గురైన వాహనాల సమాచారాన్ని అందజేయడంతో పాటు వెహికల్ షెడ్డు ఆవరణలో ఉన్న మొత్తం వాహనాలు వెహికల్ నెంబర్ లతో సమగ్ర సమాచారంతో నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఈ ఈ మహేందర్ శానిటరీ సూపర్ వైజర్ నరేందర్ ఏ ఈ ఫణి శానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్ స్మార్ట్ సిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఉర్సు ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘనపూర్ నీలగిరి వార్త.

ధర్మసాగర్ మండలం రాయగూడెం గ్రామంలోని దర్గా హజ్రత్ ఖాదర్ షా బాపు సైలనీ హార్మనీ ఉర్సు ఉత్సవాలకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గంధం సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఉర్సు ఉత్సవాలు మత సామరస్యతకు ప్రతీకలని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు కులమతాలకు అతీతంగా దర్గాల వద్ద ప్రార్ధనలు జరుపుకుని తమ కోరికలను నెరవేర్చుకుంటారని తెలిపారు. దర్గా అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని దర్గా నిర్వాహకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, ముస్లిం మత పెద్దలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ విజిట్ చేసిన డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్. మోహన్ సింగ్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ జిల్లాలోని కాశీబుగ్గ చింతల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ మరియు టీ.బీ నియంత్రణ అధికారి డాక్టర్.మోహన్ సింగ్ టీబీ నోటిఫికేషన్ అండ్ ట్రీట్మెంట్ కార్డ్స్ ను వెరిఫై చేయడం జరిగింది. ఏ.సి.ఎఫ్. క్యాంప్స్ నిర్వహించి నోటిఫికేషన్ పెంచాలి అని సూచించడం జరిగింది. అడల్ట్ బీ.సీ.జీ. వాక్సినేషన్ రిజిస్ట్రేషన్ ను టీ.బీ. బిన్ లో త్వరగా ఎంటర్ చేయాలి అని చెప్పారు. ప్రస్తుతం బర్డ్ ఫ్లూ ఎక్కువ విస్తరిస్తుంది. కాబట్టి బర్డ్ ఫ్లూ కి సంబంధించిన అవేర్నెస్ క్యాంప్స్ వైద్యాధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. అలాగే మిగతా 100 శాతం నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్ ఇన్ టైంలో కంప్లీట్ చేయాలని, హెల్త్ ఇండికేటర్స్ చెక్ చేసి ఇంప్రూవ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చింతల్, కాశి బుగ్గ వైద్యాధికారులు దిలీప్, కిరణ్, ఫార్మసిస్టు జోష్ణ, నర్సింగ్ ఆఫీసర్లు స్వప్న సబిత ,ల్యాబ్ టెక్నీషియన్ చంద్ర కిరణ్ , అకౌంటెంట్ ప్రేమలత పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కరాటే ప్రభాకర్ ఉమా దంపతులు



బుధవారం 34వ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కరాటే ప్రభాకర్ ఆయన సతీమణి ఉమా డివిజన్లోని పేద కుటుంబానికి చెందిన వివాహ మహోత్సవంలో హాజరై వధువుకు పుస్తెలు మట్టెలు అందించారు. ఈ వివాహ వేడుకల్లో డివిజన్ సభ్యులు అంజమ్మ, అరుణ, కోతిస్వరూప, అజీర తదితరులు పాల్గొన్నారు.

# 9 లక్షల గోమయ పిడకలతో అఖండ లక్ష్మీనరసింహ మహాయాగం



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాచల పట్టణం లో ని శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం దగ్గరలోనిగో గోవిందా కల్పవృక్ష నరసింహ సాలగ్రామ ఆశ్రమం నందు 2వ రోజు 9 లక్షల గోమయ పిడకలతో అఖండ లక్ష్మీనరసింహ మహాయాగం.